# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక


# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

అమరుకమ్

కపోలే పత్రాళీ కరతల నిరోధేన మృదితా
నిపీతో నిశ్వాసై రయ మమృతహృద్యో ధరరసః
ముహుః కణ్ఠే లగ్నస్తరళయతి బాష్పస్తన తటమ్
ప్రియోమన్యు ర్జాతస్తవనిరనురోధేన వయమ్.



**TFAS**
**P.O. BOX 11104**
**NEW BRUNSWICK, NJ 08906**

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ

**JULY 1990**

**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా తెలుగువారు ... సాంస్కృతిక పత్రిక

సంపుటి: 7 జూలై 1990 సంచిక: 7

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట:

ఈ నెలలో కథలు ఎక్కువయ్యాయి. వచ్చే నెలలో వ్యాసాలు కల్పించ చేస్తాం. మీ అభిప్రాయాలు తెలుపుతారు కదూ.

ఈ నెలనుండి క్రొత్త సంపాదక వర్గము నియామకం జరిగింది. దేశం మొత్తం మీద వివిధ ప్రదేశాలనుండి సభ్యులను తీసుకోవడం జరిగింది. ఈ సంపాదక వర్గం ముఖ్యోద్దేశం మన తెలుగు జ్యోతి ఎంతో ఎత్తుగా వెలిగించడంలో సహాయపడతారని ఆశిద్దాం. మన తెలుగు జ్యోతికి సలహాదారులగానూ, మంచి పెద్దలు నిర్ణయించడంలోనూ, అడ్వర్టైజ్‌మెంట్లు తేవ కలిగించడంలోనూ, ఈ సంపాదక వర్గం దోహదం చేస్తుంది. మీ యందరి తరఫున వారిని ఆహ్వానిస్తున్నాను.

ఈ నెల Question of the month ప్రచురించుటకు స్థలం దొరకలేదు. వచ్చే నెల వేస్తాము.

మీ యందరి సలహాలూ కావాలి. యువతరం దగ్గరి నుండి రచనలేవీ రావడం లేదు. వారిని ప్రోత్సహించి వారిచేత వ్రాయించండి. వ్రాయించి పంపండి.

ఇంతే సంగతి
ఇట్లు
కిదాంబి రఘునాథ్

అట్టమీది బొమ్మ: COVER DESIGN

చిత్రకారుడు: [illegible] (ఉదయం సంపాదకులు [illegible] గారి సహకారంతో).

## విషయసూచిక


1. మా మాట ... 2
2. ఏదీ సంగతి .. కథ .. అభి మన్యు ... 3
3. శరణం - గేయం .. కర్రపాలెం హనుమంతరావు ... 3
4. PICNIC NEWS ... 5
5. నైట్ డ్యూటీ .. డా॥ వి. చంద్రశేఖర్ - బహుమతి కథ ... 6,7
6. భరతఖండం .. గేయం .. సిరిప్రగ్గడ రామకోటేశ్వర రావు ... 7
7. ఏకభాష .. గేయం .. సీతా ప్రసూనమ్మ ... 9
8. 20 QUESTIONS ... 11
9. దొంగలు .. కథ ... పి. పాపిరెడ్డి ... 11
10. కన్నును ... గేయం ... జగన్నాథ శర్మ ... 12,13
11. కోరిక ... పి. సుబ్బలక్ష్మి ... బహుమతి కథ ... 15
12. Matrimonial ... 15
13. NEWS ... 16,17
14. మనిషితనం .. వి.వి.జి.యస్. మూర్తి ... బహుమతి కథ ... 16,17
15. బతుకు ... కథ ... మణిశ్రీ ... 19
16. గాయత్రి .. సత్యం శంకరమంచి ... కథ ... 19,20
17. భోజన చక్రవర్తి ... కథ .. సత్యం శంకరమంచి ... 20
18. MUSIC, ENTERTAINMENT Announcement ... 21
19. Letter from President ... 23,27
20. సమమూర్తి .. కథ .. పెద్దిభొట్ల సుబ్బరామయ్య .. 25,26,27
21. ఉష్ణం ఉష్ణేన శీతలః .. కే. సరోజ ... కథ ... 28,29
22. పొరపాటు పుట్టుమచ్చల్లో .. కథ .. జగన్నాయకి ... 29
23. శీర్షికలు ... 29
24. సంవత్సరం, సెలవిచ్చింది .. గేయం, సీతా ప్రసూనమ్మ .. 30,31
25. ఆడపిల్ల .. కాశీ విశ్వనాథ .. బహుమతి కథ .. 31
26. నా విద్యార్థుల శక్తి .. గేయం .. పి. వి. జి. .. 33,35
27. ఆత్మ బాధ .. కథ ... నండూరి సుబ్బలక్ష్మి .. 35
28. ఆశ్రితుడు ... కథ ... ఉమాశివ ... 35
29. సమాజ గతి .. గేయం .. ఘంటసాల ... 30, 31, 32



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================

## ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

*********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

## అదీ సంగతి

సత్యమూర్తి ప్రవర్తన నాకేం నచ్చలేదు. బంగారం లాంటి సంబంధం ఎందుకు కాదంటున్నాడో అర్థం కాలేదు.

సత్యమూర్తికి ముగ్గురు అమ్మాయిలు. పెద్ద అమ్మాయిని బ్యాంకు ఆఫీసరుకిచ్చాడు. రెండో అమ్మాయిని ఆర్టీసీ కండక్టర్‌కిచ్చాడు. ఇహ మూడో అమ్మాయి పెళ్ళికోసం తిరగని ఊరు అంటూ లేదు. వెతకని సంబంధం అంటూ లేదు. అటువంటి సమయంలో మంచి సంబంధం దొరికింది.

అబ్బాయి బ్యాంకులో ఆఫీసర్‌గా చేస్తున్నాడు. అందంగా వున్నాడు. పైగా కట్నం చాలా తక్కువ. అటువంటి సంబంధం ఎందుకు ఇష్టపడడం లేదో వాడి స్నేహితుడిగా తెలుసుకోలేక పోతున్నాను.



ఈ విషయమై వాడి పెద్ద కూతురుతో మా గ్లాడ దాముని వాళ్ళ ఊరు వెళ్ళాను. అదో పల్లెటూరు. ఇల్లు కష్టం లేకుండా పట్టుకోగలిగాను.

అక్కడి పరిస్థితి చూసి నా నోటి వెంట మాట రాక అలా నిల్చుండిపోయాను. సావిత్రి దొడ్లో పిడకలు చేస్తూంది. వాళ్ళాయన గేదెల్ని గడ్డి పెట్టే తోముతున్నాడు.

విషయమేమిటంటే ఆ ఊళ్లో వాళ్లకి గేదెలు, ఆవులు కొనుక్కోమని అప్పులు ఇచ్చారట! తీసుకున్న అప్పులు ఎంతకీ తీర్చడం లేదని, తీసుకున్న అప్పులు తీర్చమని బ్యాంకు వాళ్లు అడిగేసరికి వాళ్లంతా "అప్పులు తీర్చడానికి మా దగ్గర డబ్బులు లేవు. కావాలంటే మీరిచ్చిన గేదెలు, ఆవులు తీసుకోండని ఈ ఆఫీసర్ ఇంట్లో వదిలి వెళ్ళిపోయారట.

సత్యమూర్తి ఆ బ్యాంకు ఆఫీసర్ సంబంధం ఎందుకు ఇష్టపడడం లేదో ఇప్పుడు అర్థమైంది!

—"అభిమన్యు"

ఎన్.టి.రామారావుగారు 'శ్రీ సీతారామ కల్యాణం' చిత్రం నిర్మిస్తున్న కాలంలో వారి ప్రొడక్షన్ శాఖలో ఒకరు- కాస్త వయసు మళ్ళిన వృద్ధనారి ఒకామెను మండోదరి వేషానికి బావుంటుందని సూచించారు.


దానికి రామారావు చిరునవ్వుతో "ఆ కాలపు మండోదరితో నేనీ ఫిల్మ్ తీయడం లేదయ్యా" అని ఛలోక్తిగా అనేసి ఊరుకున్నారు.


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**

The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


### కిరణం

క్రోటానుకోట్ల 'కాంతి వర్షాలు' గడిచి
ఈ పుడమిపైని
ఏ అగాధాలనైనా
అపార పారావారాలనైనా
అంబర చుంబిత శిఖరాగ్ర భాగాలనైనా
ఉగ్ర మహోదగ్ర దుర్గమారణ్యాలనైనా
అంతెందుకు
ఈ అనంతానంత విశ్వాంతరాళ గోళ సీమ
లలోని ఏ రేణువునైనా
స్పృశించగలను.
ఒక్క
మూసివున్న మూఢుని మది గదిలోపలి
గోడలను తప్ప.

—తర్లపాలెం హనుమంతరావు



# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# A SUMMER PICNIC

Organized by TLCA
in cooperation with TFAS

**Sunday, July 29, 1990, 10 am - 4 pm**


**TALLMAN STATE PARK, PARKHILL, NY**

Tennis, Basket Ball, Track, Swimming Pool, Sight Seeing etc.
(POT LUCK LUNCH, BRING YOUR OWN FOOD)

Directions: George Washington Bridge to Palisades Parkway exit 4 to Rte. 9W North, Approximately 2 miles, Park is on the right.

## Come And Enjoy

Info: (201) 947-0910




ఆంధ్రప్రదేశ్ వరద బాధితులకు విశేషంగా, ధారాళంగా
విరాళాలనిచ్చి ఆదుకొనండి! అభివృద్ధికి పాటుపడండి.


Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*


## CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90


**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# నైట్ డ్యూటీ

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) కథల పోటీలో 300/-రు బహుమతి పొందిన కథ

డాక్టర్ వి.చంద్రశేఖర్

ఆ రాత్రి ఒక 'ఎలిజీ'లా నన్ను వెంటాడుతూనే వుంటుంది, ఆ రాత్రి ఎప్పటికీ నా జ్ఞాపకంలో మిగిలి పోతుంది. ఆ రాత్రితో పాటే మరో వ్యక్తి కూడా నా జ్ఞాపకాల్లో నిలిచి వుంటుంది. ఆ వ్యక్తి నర్సింగ్ స్టూడెంట్ ఝాన్సీ. నాకు ఆమె నమ్మే సిద్ధాంతాల గురించీ, ఉద్యమాల గురించీ అంతగా తెలీదు. కానీ, ఆమె త్యాగం మాత్రం విస్మయ పరుస్తూనే వుంటుంది.



"తెరిచిన గుడిలాంటిది హాస్పిటల్. బిహేవ్ లైక్ ఎ డివోటెడ్ ప్రీస్ట్" హౌస్ సర్జన్సీలో చేరేముందు ప్రొఫెసరుగారు ఇచ్చిన వెల్‌కమ్ నోట్. ఏమి జోక్ వేశారు సార్. కలకాలం గుర్తుంచుకోవాల్సిన జోక్. పగిలిన సిరంజ్‌లు, మొద్దుబారిన నీడిల్సూ, ఎక్స్‌పయిరీ డేటు అయిపోయి 'మృత్యువు నోట్లో పాల పీకలం' అన్నట్లుగ్గా చూస్తున్న స్ట్రెప్టో పెన్సిలిన్లూ, నైవేద్యపు చీరపై మెన్సెస్ మరకలా ఫంగస్ పట్టిన సెలైన్ బాటిల్సూ-ఇది సార్ హాస్పిటల్ అంటే. తుప్పు పట్టిన మంచాలూ, అన్ని రకాల బాక్టీరియాలకూ,వైరస్‌లకూ ఆహ్వానం పలికే ముసలి వేశ్యల్లాంటి బెడ్లు, వాటిపై భగవంతుని కర్మాగారంలో పనికిరాక పారవేసిన యంత్రాల్లాంటి పేషెంట్లు. "పేషెంటు ఈజ్ ది రియల్ టీచర్! అతన్ని గౌరవించు. ప్రేమించు"-సార్ చెప్పిన ఆణిముత్యాలే యివి. "కొంగర్లు తిరుగుతూ ఏమిటా సిగ్గు, ఇప్పుడే సమర్త ఆడినదాన్లా! జాకెట్టు పైకి లాక్కో. డాక్టరుగారు గుండె పరీక్ష చేస్తారు".

"మగాయన కదమ్మా! సిగ్గేస్తుంది".

"ఏమి నీలుగుతున్నావే! అంత సిగ్గయినదానివి వెయ్యిరూపాయిలు పట్టుకుని ఏ ప్రైవేటు నర్సింగ్ హోమ్‌కో వెళ్ళక పోయావా? ఊరికే మందిస్తామంటే నకరాలు పోతున్నావే!" స్టాఫ్ నర్సు అరుపులు.


కాండ్రించి ముఖంపై ఊసినట్లుగ్గా ఒక అసహ్యకరమైన అవమానంలా ఆవేళ్టి నా నైట్ డ్యూటీ మొదలైంది. రాత్రి తొమ్మిదింటికి రొటీన్ రౌండ్స్ చేస్తున్నాను. "సార్! ఈ పేషెంటుకు మందులివ్వద్దన్నారు పెద్ద డాక్టరుగారు. మరీ గొడవ చేస్తే ఎనాల్జిన్నో, ఐరన్ టాబ్లెటో ఇవ్వమన్నారు. అబ్జర్వేషనట. డయాగ్నోసిస్ ఇంకా కన్‌ఫర్మ్ కాలేదట" డ్యూటీ నర్సు వినయంగా చెప్పింది. అబ్జర్వేషన్! వల్లకాదు. రేటు కుదిరి వుండదు. డబ్బు చేతిలో పడితేనే ట్రీట్‌మెంటు. ఈ లోపల పేషెంటు కాస్తా టపా కట్టేస్తాడు. ఈ హాస్పటల్లో డాక్టర్రే, ఒక నయంకాని వ్యాధి. ఇక్కడ పేషెంటు శిలువపై జీసస్. హౌస్ సర్జన్లు ద్రోహం చేసిన జూడాస్. ఏం చెయ్యగలను నేను. మందు లివ్వకుండానే ముందుకు కదిలాను.

మరో పేషెంటు. ఏమిటి తల్లీ! నీ బాధ! "ఇదో స్పెషల్ కేసు సార్. గైనిక్ వార్డు కేసు. కార్డియాక్ ట్రబుల్ అని మనకు రిఫర్ చేశారు. ఇదో 'విడో' సార్! మొగుడు చచ్చి నాలుగేళ్ళవుతుంది. డబ్బిస్తారని ఆశతో స్టెరిలైజేషన్ కాంప్ కొచ్చి ట్యూబెక్టమీ చేయించుకొంది. పి.జి. స్టూడెంటు ఎవరో చేశాడట ఆపరేషను. కాంప్లికేషన్స్ డెవలప్ అయినాయట. అక్కడుంటే గొడవవుతుందని మన ముఖాన పడేశారు" నర్సు చెప్పింది. కళ్ళనిండా సిగ్గు, దైన్యం నింపుకొని "బిడ్డలకు రెండు పూటలైనా కడుపు నిండా తిండి పెడదామని ఈ కక్కుర్తి పని చేశానయ్యా! నాకేమన్నా అయితే బిడ్డలు అనాథ లవుతారు. దయ చూపండి బాబు" అంటూ చేతులు జోడించింది పేషెంటు.

నీ బాధలు గాథలు ఎవరికి అర్థం అవుతాయి తల్లీ! నువ్వో 'ఒళ్ళు బలిసిన లం......'గానే మా నర్సుకు కనిపిస్తావు. నువ్వో 'చిరాకు కలిగించే న్యూసెన్సు'లాగే డాక్టర్లకు తోస్తావు. నీ ఆకలి, నీ అమ్మ ప్రేమ ఎవరికర్థం అవుతాయి!

రౌండ్స్ ముగిసేసరికి పదకొండు దాటింది. "స్పెషల్ వార్డులో ఖైదీ ఒకడున్నాడు. అటెండుకండి సార్. నక్సలైట్ లీడరట. బాగా పోలీసు బందోబస్తు వుంది. జైల్లో సూసైడ్ ఎటెంప్ట్ చేశాడట. పొద్దునొచ్చింది కేసు. స్పెషల్ కేసు అని

మిగతా 7 వ పేజీలో




## అసలైన భార్యాభర్తలు

రవిచంద్, చంద్రిక ఇద్దరూ కలిసి ఫోటో దిగాలని స్టూడియోకి వెళ్లారు. ఫోటోగ్రాఫర్ చంద్రికని కుర్చీలో కూర్చోబెట్టి రవిచంద్‌ని భార్య భుజం మీద చేయి పెట్టి నిలబడమంటూ చెప్పి, యాంగిల్ కోసం తాపత్రయపడుతున్నాడు.

"ఇలా ఎందుకు" అని అడిగాడు రవిచంద్.

'నేచురల్‌గా వుంటుంది. భార్యాభర్తల్లా వుంటారు' అన్నాడు ఫోటోగ్రాఫర్.


"దాని కోసమే అయితే ఇలా లాభం లేదు. మా ఆవిణ్ని 'పోకెట్'లో చెయి పెట్టి ప్రక్కనే నిలబడమనండి! చూసీ చూడగానే అసలైన భార్యాభర్తలు అనిపిస్తుంది" అన్నాడు రవిచంద్ భార్య వైపు వోరగా కోరగా చూస్తూ.

—ధరణీప్రగడ సత్యమూర్తి

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

**A-8, Newport Center Mall**
**30, Mall Drive West**
**Jersey City, NJ 07310**
**(201) 626-6200**

**34-33, 75th Street,**
**Jackson Heights,**
**NY 113722**
**(718) 429-5230**

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.RAO 

In this forum, Telugu Jyothi publishes every month 20 interesting questions and provides answers elsewhere in this issue.

This month the subject is MOUNTAINS. As you all know, mountain is an area of land that is relatively much higher than the land surrounding it. From times immemorial, to live on the top of mountain is certainly a prestiage issue; in almost all religions - from Hinduism to Judaism, the gods have lived on top of mountains ! And the top of the mountain is the closest point to Heaven !

Now for the questions :

1. How do you define a mountain/ hill/hillock?
2. What is orogenesis ?
3. How many kinds of mountains are there ?
4. How are the mountains formed?
5. Name the top 10 highest mountains.
6. Amongst the top 10 highest mountains, which one's top was NOT actually stepped upon on religious beliefs?
7. Which is the highest mountain in (1) North America, (2) USA, (3) Western Hemisphere, (4) USSR, (5) New Zealand, (6) Africa, (7) Western Europe?
8. Broadly speaking how many mountain ranges are there in the world?
9. Next to Himalayas, which is the second highest mountain range?
10. Which major moutain has been ascended by US women team/ Japanese women team?
11. Which mountain is considered taller than Mt Everest and where is it?
12. Before Mt Everest was conclusively prooved to be the tallest in 1932, which mountain was considered as the tallest till then, and where is it?
13. Which is the highest island mountain of the world?
14. Amongst the top 10 highest mountains, which was "conquered" last ?
15. Amongst the top 10 tallest mountains, which one was considered as the most difficult and why?
16. In the art of mountain climbing, which part is considered as most vital?
17. Who is the father of mountain climbing ?
18. Who started/poinered mountain climbing first and when?
19. Can mountains be formed even now ?
20. What is mountain ash ?

Answers on page no........38

**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

**The New York Times**
**Asbury Park Press**
**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups


* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine
Catering For All Occasions & Full Take Out Service Available

## Palace of India

*Royal Indian Cuisine*

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ





**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF**
**Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp.8/15/90

# దొంగలు



పి. పాపిరెడ్డి

'ఏదవ కోడి ఎంత పని జేసింది' అంటూ యథావిథిగా ఏడవసారి గొణిగాడు రంగయ్య. ఇంతకాలం గోడ గడియారంలా టంచన్‌గా తెల్లవారు ఝూమున లేపేది. ఇవ్వాళ దీనికే మొచ్చింది? అర్థాంతరంగా కూసింది! తుమ్మల తోపు వచ్చేసరికి తెల్లవారు తుందనుకుంటే తెల్లవారటమటుంచి చీకటి యింకా దట్టమై తుమ్మల తోపులా తనముందు నిలబడింది.

ఆలోచించుకుంటూ అనుమానంగా అడుగులు వేస్తున్న తాతకు చప్పుడు వినిపించి వెనక్కు తిరిగి మాచాడు.

మామూలు పంచె, అరచేతుల చొక్కా, జుట్టు ముడి, పై కండువాతో మసగ మసగ్గా కనపడ్డ మనిషిని చూసి రంగయ్య తాతకు భయం వెయ్యకపోగా ఉన్న భయం పోయి సంతోషంగా శ్వాస పీల్చుకున్నాడు. 'మనిషి తోడు దొరికింది, పరవాలేదు,' అనుకున్నాడు.

"ఏ ఊరు తాతా ఇంత రాత్తిరేల బయలుదేరావు" అన్నాడా వ్యక్తి. ఇంత సేపు మనసు లోనే సుళ్ళు తిరుగుతున్న కోడి మీద కోపం ఒక్కసారి భళ్ళున బైటపడింది. "ఏమీ చెప్పేదిలే నాయినా. కోడిని నమ్ముకొని యేట్లోకి దిగినా. అర్ధరేతికి కూసి నా దుంప దెంచింది" అన్నాడు తాత. "మీ దేవూరు ? ఎక్కడికెళ్ళాలి? నీవుతోడుండావు కనక సరిపోయింది కాని లేకుంటే నాగతేంకాను?" అంటూ నిశ్వసించాడు. ఆ నిశ్వాసంలో ఎంత విశ్వాసం! "నేను తోడు లేక పోతే మాత్రం నిన్ను ఏం చేస్తారు. తాత? నీ దగ్గరేముందని అన్నాడావ్యక్తి.

రంగయ్య తాత చిన్నగా నవ్వి, మంద్రస్థాయిలో "నన్నేమి చేసినా ఫరావాలేదు నాయనా! నా కూతురి బతుకు భంగమై పోతుందనే నా బాధ. దాని జీవితం గాలిలో దీపంలా ఉంది. ఎట్టాగో ఆయేదు కొండల వాడి దయవలన వాడి మనసు మార్చి, 'కట్నం లేకపోతే మానె గుడ్డలు పెట్టి పంపించు, తీసికెళ్తానంటూ జాబు రాశాడు. ముసలోళ్ళం కూలి నాలీ చేసి రెక్కవిరుసుకున్న మొత్తం మూడు వందలుంటే గుడ్డలు తెద్దామని పట్నం బయలు దేరాను. దీని పాడుగాను ఈ కోడి..."

ఆ వ్యక్తి గట్టిగా నవ్వాడు! "కోడిదేందిలే తాత. మనరాత బాగుండాలి గాని" అన్నాడు.

రాత అనగానే తాతకు వేదాంతం గుర్తుకు వచ్చి "ఏందోలే నాయనా, ఏదో ఒక రోజు ఈ ఆకు రాలి పోయేదే కదా! అయితే ఉన్న నాలుగు రోజులు ఈ ఊగులాట తప్పదనుకో" అంటూ ఎదురుగా చూసి తాత నిర్ఘాంత పోయాడు. నల్లగా తుమ్మ మొద్దులాంటి నలుగురు మనుషులు. చేతిలో దుడ్డు కర్రలు! "ఏందిరా ముసలోడా! ఏదైనా తెస్తున్నవా? ఊరికే ఊగులాడుకుంటూ వస్తున్నవా" అంటూ కర్ర అడ్డం పెట్టారు.

వేదాంతం ఇగిరిపోయి వళ్ళంతా చెమట పట్టింది తాతకు నోరు పెగలడం లేదు. పక్క నున్న మనిషి వైపు చూశాడు నీ వేదిక్కన్నట్టు! "తాత దగ్గర ఉండేది మూడొందలేరా" అన్నాడు నవ్వుతూ. 'ఈడు కూడా వాడేనా!' తాత గుండె ఒక్కసారి ఆగిపోయినట్ల యింది. శరీరం వణుకుతూంది. కన్న కూతురి మొఖం కళ్ళ ముందు కనపడి కనుకొలకుల్లో నీళ్లు నిలిచాయి.

"ఏంది ముసలోడా, వణికితే వదలి పెడ్తా మనుకున్నావా? ముందా మూడొందలు ఆడపెట్టు" అన్నాడొకడు కర్కశంగా.

వెంట వచ్చిన మనిషి తాత ముఖం లోకి చూస్తూ "మనలాంటి దొంగసొమ్ము కాదురా తాతది. ముస లోళ్ళు చెమటోడ్చి సంపాయించింది. అందులో అది ఆడకూతురి బతుక్కోసం కూడ బెట్టింది. దాన్ని ముట్టుకుంటే భగవంతుడు కూడా మనల్ని సెమించడు" అన్నాడు. నల్గురు మారుమాట లేకుండా పక్కకు తప్పుకున్నారు.

తోపు దాటించి వెనుదిరిగిన వ్యక్తి చేతులను తన చేతుల్లోకి తీసికొని కళ్ళ కద్దుకొని "నీకు కొడుకునైపుట్టి నీ ఋణం తీర్చుకుంటాను బాబు" అన్నాడు తాత. ముడతలు పడ్డ చెక్కిళ్ళ మీద జారే కన్నీటి చుక్కలు తుడిచి ఆనందంగా ఈల వేసుకుంటూ వెళ్ళిపోయాడా వ్యక్తి.

పట్నం పొలిమేరలో మండల ప్రజాపరిషత్తు కార్యాలయం కనపడేసరికి తాతకు తన పట్టా సంగతి గుర్తు కొచ్చింది. యం.ఆర్.వో పట్టాల రామయ్యను కలుసుకొని తన పొలం సంగతి విన్నవించుకొన్నాడు తాత. అయ్యగారు ఆర్రై ఆంజనేయుల వైపు చూపారు. ఆంజనేయులు రంగయ్య తాత వాలకం చూచి హెడ్ గుమస్తా వీరభద్రాన్ని చూపాడు. వీరభద్రం కాగితాల మధ్యన దూరిన గణపతిని చూపాడు. గణపతి విసుగ్గా చూచి' అయ్య గార్ని కలవమని మరల కట్టల్లో దూరాడు. 'కథ తిరిగి మొదటికొచ్చిందే' అనుకుంటూ ఏమి చేయాలో తోచక నిలుచున్న రంగయ్య తాతను అటెండరు అప్పారావు ఆపద్బాంధవునిలా ఆదుకున్నాడు. పార్థునికి పార్థసారథిలా గీతను బోధించాడు. "తాతా నా మాట వినుకో. ముందు గణపతి పూజ చేసుకో. ఆ తర్వాత ఆ ప్రక్కనే ఉన్న వీరభద్రయ్య గార్కి కానుకెయ్యి. ఆ తర్వాత ఆర్రై ఆంజనేయులు గార్కి దక్షిణ వేసి దండం పెట్టు. అప్పడెళ్ళి మూల విరాట్టుకు ముడుపులు చెల్లించుకో. అప్పుడు నీ పని క్షణాల మీద జరిగి పోద్ది" అన్నాడు అప్పారావు.

"అదేదో నీవే చేసి పెట్టు నాయ నా, పాత కాలపు ముసిలోన్ని, ఇవన్నీ నాకేమీ తెలుసు?" అన్నాడు రంగయ్య తాత.

"అసలు జేబులో ఎంతుందో చూడు" అన్నాడు అప్పారావు.

రంగయ్య తాత జేబులోంచి పొట్లం తీసి "కూతురి కాపురం నిలబెట్టడానికి గుడ్డల కోసం వచ్చాను బాబు. రెండొందలకు తీసుకపోతాను. ఈ వంద తీసుకోని పని చేసి పెట్టు బాబు" అన్నాడు రంగయ్య తాత.

అద్దం పగిలినట్లు భళ్ళున నవ్వాడు హెడ్ గుమస్తా వీరభద్రం. "బజారుకు వెళ్ళి బొరుగులు కొనుక్కో. పిల్లోల్లకు పెడితే పుణ్యం వస్తది" అన్నాడు.

ఆర్రై ఆంజనేయులు అందుకున్నాడు. "అదేంటి పెద్దాయినా. నీ పొలం మీద ఎంత ఒత్తిడి వచ్చిందనుకున్నావ్. ఒక్క మాటరాస్తే నీ పట్టా ఎగిరి పోతుంది. కన్న కూతురుంటున్నావు గనక చెప్తున్నా, ఆడ పిల్ల తండ్రివి. ఆలస్యం చేస్తే అన్యాయమై పోతావు" అంటూ "ఆ పొట్లం ఇట్లా పట్టుక రావోయ్ అప్పారావు. ఎట్లాగో ఆ మూడొందలతోనే ముడిపెట్టవయ్యా వీరభద్రం. ఏ చేస్తాం? ఖర్మ!" అంటూ విసుక్కుంటూ ఫైళ్ళు కెలికి ఒక కాగితం పైకి తీసాడు "దీని మీద వేలు ముద్ర వెయ్యవయ్య పెద్దయ్య" అంటూ ఆ కాగితం ముందుకు తోసాడు ఆంజనేయులు. వేలు ముద్ర వేసిన కాగితం, నోట్ల పొట్లం ఆంజనేయుల కప్పజెప్పి అవతల కేసును 'టేకప్' చేయడానికి ఆనందంగా వెళ్ళాడు అప్పారావు.

ఒట్టి చేతులతో ఇల్లు చేరిన రంగయ్య తాతను చూచి వాకిట్లోనేని లేసి "చీరలేవీ?" అంది సీతమ్మవ్వ. "డబ్బులు దొంగలు కొట్టేశారు" అన్నాడు రంగయ్య తాత నింపాదిగా.

## కన్నును కౌలుకు తీసుకున్నారు!

నీ కన్ను నీతో దొంగాటలాడుతుంది!
చల్ల చల్లగా నిన్ను మోసం చేసి, దోపిడీ
చేసి,
నీ నుంచి నిన్ను కనుమరుగు చేసి,
నిన్ను ఒంటరిని చేస్తుంది!

స్వప్నాల్ని స్రవించే
ప్రతి పుటనీ, ప్రతి దృశ్యాన్నీ చూపిస్తూ,
రెప్పలల్లార్చి రెచ్చగొడుతుంది జాగ్రత్త!

బొమ్మ పిస్తోలు గురిపెట్టి,
ఆటలో నిన్ను హత్య చేసి,

పొడి పొడిగా తడి చేసుకుని,
రెటీనాతో రెపరెపలాడే నీ కన్ను—
అసలు తుపాకీని చూపక
నీతో దోబూచులాడుతుంది!
కన్నును కౌలుకు తీసుకున్నారు!
గవ్వ నయం! గాజుగోళీ నయం!

-జగన్నాథ శర్మ

తెలుగు కళాసమితి న్యూజెర్సీ ఉగాది కథల పోటీలో రూ. 300లు బహుమతి పొందిన కథ

# శేషప్రశ్న

—పి. సుబ్బలక్ష్మి

**కాలింగ్ బెల్ నొక్కానేగాని కానిసమయంలో వచ్చానేమోనని కాస్త భయపడ్డాను.**

"రా; రా.. మంచి సమయానికి వచ్చావు... ఈ ఉద్యోగం కూడా దొరక్క పోతే యింక నేను బ్రతకనంటూ యెలా మాట్లాడుతున్నాడో చూడు' అంటూ రవి తల్లి తలుపు తీసి ఆహ్వానించడంతో లోపలికి వెళ్ళాను. రవి సోఫాలో మోకాళ్ళ మీద మోచేతులానించి, రెండు చేతుల మధ్య ముఖాన్ని కప్పుకుని కూర్చుని వున్నాడు.

'నువ్వైనా వాడికి కాస్త ధైర్యం చెప్పు సారథీ!' జానకమ్మగారి మాటలకి రవి ప్రక్కగా వెళ్ళి సోఫాలో కూర్చుని భుజం మీద చెయ్యి వేశాను. 'రవీ.. మొన్నేదో కంపెనీలో క్లర్కు పోస్టుకి అప్లై చేశావు కదా? ఏమైంది?' అన్నాను.

రవి కళ్ళెత్తి నా వైపు చూశాడు... ఆ కళ్ళ నిండా నిరాశ గూడుకట్టుకుని వుంది... "ఉన్నదొక్క వేకెన్సీ... దానికి తొంభై ఆరుగురు వచ్చారు ... వ్రాత పరీక్షలో సెలెక్టయిన వాళ్ళ పేర్లు నిన్ననే బోర్డు పెట్టారు. అందులో నా పేరు మెరిట్‌లో రెండవ స్థానంలో వుంది. కాని, ఏం లాభం? ఎవరో పి. రామారావుట! అతని పేరు మొదట వుంది. రేపు ఇంటర్వ్యూలు. అతనుగాని ఇంటర్వ్యూకి హాజరైతే నాకీ ఉద్యోగం కూడా రాదు. చేతికొచ్చిన అవకాశం అతనెందుకు వదులుకుంటాడు చెప్పు? అందుకే ఇంక ఈ ఉద్యోగం నాకు రాదని తేలిపోయింది. నేను ఇంటర్వ్యూకి కూడా వెళ్ళదలచుకోలేదు" అన్నాడు బాధగా.

"చూడు సారథీ! ఆ తెలివితక్కువ మాటలు.. ఏదైనా ఆటంకం వచ్చి ఆ అబ్బాయి రేపు ఇంటర్వ్యూకి రాలేదనుకో. వీడికి ఉద్యోగం వచ్చే అవకాశం వుంది కదా? నువ్వైనా చెబితే వింటాడేమో చెప్పు. వెయ్యి దేముళ్ళకి మొక్కుకుంటున్నాను ఈ ఉద్యోగం వీడికే రావాలని" జానకమ్మగారి మాటలకి కించిదాశ్చర్యపోయాను. అంటే...? ఈవిడ పరోక్షంగా ఆ 'రామారావు'కి ఉద్యోగం రాకూడదని కోరుకుంటున్నట్లా?

ఒక అరగంట రవికి ధైర్యం చెప్పి ఇంటికి వచ్చేశాను.

** ** **

రాత్రి పది గంటలయింది.

అమ్మా, నాన్న ఏదో దీర్ఘంగా చర్చించుకుంటున్నారు. నాన్నగారు "వద్దు... అలా బాగుండదు" అంటున్నారు. అమ్మ "ఫర్వాలేదు... కాలాన్ని బట్టి మనం కూడా మన పద్ధతులని మార్చుకోవాలి. ముక్కు సూటిగానే పోతామంటే కొన్ని పనులు జరగవు" అని నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తోంది.

ఇంటికి పెద్ద కొడుకుని కదా అంటీముట్టనట్టుంటే బాగుండదని నేను వెళ్ళి కూర్చున్నాను వాళ్ళ ప్రక్కనే. నేను అడగక్కర్లేకుండానే అమ్మ నాకు విషయమంతా వివరించింది.

"మీ చెల్లెలుకి మంచి సంబంధం వుందిరా. వెళ్ళి మాట్లాడమంటుంటే.. వాళ్ళు రెండు రోజుల క్రితమే ఏదో సంబంధం చూసుకుని వచ్చారు... అమ్మాయి కూడా నచ్చింది... రేపో మాపో ముహూర్తాలు కూడా పెట్టుకుంటారు... ఇప్పుడు వెడితే ఏం బాగుంటుందంటారు మీ నాన్నగారు. బాగుండే దేమిటి? మన లలితకి అన్ని విధాలా తగిన సంబంధం. ఆస్తికి ఆస్తి మంచి ఉద్యోగం, చక్కని రూపురేఖా... ఇవన్నీ వున్న సంబంధం కోసం రెండేళ్ళుగా చెప్పులరిగేలా తిరుగుతున్నా దొరుకుతోందా చెప్పు? ఆస్తి వుంటే, మంచి ఉద్యోగం వుండదు. ఈ రెండూ వుంటే అబ్బాయి నచ్చడం లేదు. అదేదో మనకి ముందు తెలిస్తే అసలు వాళ్ళు ఆ సంబంధం కోసం వెళ్ళకుండా మన లలితకే సెటిల్ చేసుకునేవాళ్ళం. ఎందుకో నాకు మాత్రం గట్టి నమ్మకముంది. నాన్నగారు వెళ్ళి మరో అయిదో, పదో (వేలు) ఎక్కువ ఇస్తామని ఆశ చూపిస్తే వాళ్ళు తప్పక వస్తారని... డబ్బుకి లొంగని వాళ్ళెవరుంటారు చెప్పు? ఇంతకీ 'పెళ్ళి చూపులు' అయ్యాయి తప్ప నిశ్చయ తాంబూలాలు పుచ్చుకోలేదు. ఈ రోజుల్లో పీటల మీద పెళ్ళిళ్ళే ఆగిపోతున్నాయి. ఇదొక లెక్కా?" గుక్క త్రిప్పుకోకుండా అమ్మ చెప్పిన తీరు చెల్లెలికి 'ఆ' సంబంధం కుదరాలని అమ్మకి ఎంత పట్టుదలగా వుందో తెలియజెపుతోంది.

చివరికి మా నాన్నగారిని 'ప్రయత్నం చెయ్యడంలో నష్టం లేదు కదా?' అనే స్థితికి తీసుకువచ్చింది.

రవి ఇంట్లో జరిగిన సంఘటనకీ, ఇప్పుడు మా ఇంట్లో జరిగిన ఈ ఉదంతానికీ సాదృశ్యం కనిపించి నాలో నేనే నవ్వుకున్నాను.

** ** **

ఆ రోజు శనివారం. నేను ఆఫీసు నుండి తిరిగివస్తూ వుండగా ప్రక్కింటి అభిలాష్ పరిగెత్తుకుంటూ వచ్చాడు... "అంకుల్ ఈసారి రన్నింగ్ రేస్‌లో నేను ఫస్టు వచ్చాను... తెలుసా? ఇదిగో చూడు ఈ 'కప్' ఇచ్చారు" అన్నాడు చేతిలోని కప్‌ని చూపిస్తూ.

"వెరీ గుడ్.. ఎప్పుడూ సెకండ్, థర్డ్ వచ్చేవాడివి ఈసారి చూశావా పట్టుదలతో కృషి చేస్తే ఎలా ఫస్టు వచ్చావో?" అన్నాను అభిలాష్ వీపు మీద మెచ్చుకోలుగా తడుతూ. వాడు ఇచ్చిన సమాధానానికి మాత్రం నా తల తిరిగిపోయింది.

''అదేం కాదంకుల్... నేను ముందే చెప్పానుగా ఆ రాముగాడు పోటీలో వుంటే ఫస్టు వాడికే వస్తుంది... చాలా ఫాస్ట్‌గా పరుగెడతాడు. అందుకే ఈసారి వాడిని పోటీకి రాకుండా చెయ్యమని దేవుడికి దండం పెట్టుకున్నాను. గమ్మత్తుగా ఏమైందో తెలుసా? నిన్న బస్సు దిగుతున్నప్పుడు త్రొక్కిసలాటలో క్రిందపడి పోతే పాపం వాడి కాలికి ఫ్రాక్చర్ అయిందిట! వారం రోజుల దాకా కట్టు విప్పరట! అందుకే నాకు ఫస్టు ప్రయిజ్!''

అభిలాష్ వెళ్ళిపోయాడు కానీ, నాలోని శేషప్రశ్న మళ్ళీ తలెత్తింది.

** ** **



ఇప్పుడు నాకు పెళ్ళి అయింది. ఇద్దరు పిల్లలు. ఉద్యోగరీత్యా హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ మీద వచ్చి ఇళ్ళ వేటలో పడ్డాను. నాకు ఆఫీసుకి దగ్గరగా, పిల్లల స్కూలుకి, బజారుకి అన్నింటికీ అందుబాటులో వుండే ఏరియాలో ఇల్లు ఖాళీ వుందని తెలిసి వెళ్ళాను. కానీ, నా దురదృష్టం... ఒక్క గంట క్రితం ఎవరో వచ్చి ఎడ్వాన్స్ ఇచ్చి తాళం వేసుకుని వెళ్ళారని చెప్పాడు ఓనరు.

పది రోజులు వెతకగా, వెతకగా దొరికిన ఈ ఇల్లు కూడా చేజారిపోతున్నందుకు మనసంతా పాడైపోయింది. అప్పటికే ఫామిలీతో నా ఫ్రెండ్ ఇంట్లో తిష్టవేసి పదిహేను రోజులవుతోంది.

రాత్రి పడుకోబోయే ముందు మా శ్రీమతి అడిగిన ప్రశ్నకు గతుక్కుమన్నాను —''ఏదైనా కారణం వల్ల ఆ తాళం వేసుకున్న వాళ్ళు రాకపోతే మనకి ఆ ఇల్లు దొరికినట్టే కదండీ... దేముడికి గట్టి దండం పెట్టండి... నేనూ తిరుపతి వస్తానని మొక్కుకున్నాను.''

శ్రీమతి ఆలోచన తప్పని తెలిసినా, తప్పనిసరి అని మాత్రం నా మనసు కన్పించింది. పడుకోబోయే ముందు చేసే దైవ ప్రార్థనలో ఆ 'కోరిక' చోటుచేసుకుందని వేరే చెప్పాలా?

** ** **

రవికి ఉద్యోగం వచ్చి ఇప్పుడు పెద్ద ఆఫీసరు రాంకులో వున్నాడు... కానీ, ఆ రోజు ఇంటర్వ్యూకి వస్తున్న పి. రామారావు యాక్సిడెంట్‌లో శాశ్వతంగా రవి త్రోవలో నుంచి తప్పుకున్నాడని తెలిస్తే (మనసున్న) ఏ మనిషికైనా ఏ మూలో కలుక్కుమనక మానుతుందా?

మా చెల్లాయి లలిత 'ఆ సంబంధం' చేసుకుని పిల్లా పాపలతో హాయిగా వుంది. మరి ఆ సంబంధం తప్పిపోయిన అమ్మాయి సంగతి ఎవరైనా ఆలోచించారా? 'తాంబూలాల' వరకు వచ్చిన సంబంధం తప్పి పోయిందంటే అమ్మాయిలో ఏదో లోపం వుందని 'లోకం' పుకారు పుట్టించింది. ఫలితంగా ఆమె ఈ రోజు జీవచ్ఛవంలా బ్రతుకుతున్న నలభై ఏళ్ళ కన్య!


ఇంక అభిలాష్ సంగతి! తను ఫస్టు రావాలంటే ఎప్పుడూ ఫస్టు వచ్చే 'రామూ' పోటీలో పాల్గొకుండా వుండాలని దండం పెట్టుకున్నాడే కాని తను ఇంకాస్త పట్టుదలతో ప్రయత్నిద్దామని ఆలోచించలేదు.

మరి నేను? నేను కూడా అందుకు అతీతుడిని కాను. నేనూ మనిషినే కదా? మూడేళ్ళుగా ఈ ఇంట్లో అన్ని సుఖాలు అనుభవిస్తున్నాను... కానీ, నా కంటే ముందు అడ్వాన్స్ ఇచ్చిన వ్యక్తి ఆ ఊరు వచ్చిన ముహూర్తాన వున్న ఒక్క కొడుకు అకాల మరణం చెందాడనే బెంగతో మళ్ళీ తిరిగి ట్రాన్స్‌ఫర్‌కి పెట్టుకుని వెళ్ళిపోయాడని మీకు చెప్పకపోతే అది ఆత్మవంచనే అవుతుంది.


నాటికీ, నేటికీ నాకు జవాబు దొరకని ప్రశ్న ఒక్కటే! ఒక వ్యక్తి బాగుపడాలంటే... మరొక వ్యక్తి చెడిపోవాలా? ఒక వ్యక్తి లాభం పొందాలంటే మరో వ్యక్తి నష్టపోవాలా? ఎక్కడుంది లోపం? వ్యవస్థలోనా? మానవుడి ప్రవృత్తిలోనా?

'నా' అనే పదాన్ని నీ వాళ్ళకే పరిమితం చేయక అలా అలా విశ్వమంతా వ్యాపింపచేసినవాడు నీ ప్రశ్నకి సమాధానం తప్పకుండా దొరుకుతుంది... ఎవరో కాదు ... నాలోని అంతరాత్మ నొక్కి చెబుతోంది.. నిజమేనేమో?

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) వారి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్




తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) వారి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్



PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")


R.K. VIDEO DUB — PAL • NTSC • SECAM

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

**********************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
**********************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## KAMALA ENTERPRISES

INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

**MATRIMONIALS**

**M9005083:** For a Telugu Brahmin, M.Sc.,worked as a software developer in Qatar, Had courses in England, 35 yrs. 5'10" working in India from fair and beautiful citizen US/Canada girls of 30 years. Caste/Language no bar. w.r.t. K.B. Rao, 1-4-886/1-13, New Bakaram, Hyderabad - 500 380.

**M9005093:** Parents invite alliance from well educated Brahmin girls for their son, MD, 27 yrs. 5'6", PR/US. Pl. w.r.t. the following address.

**M9006101:** For a visiting programmer, M.Tech, 32 yrs. 5'3", leagally divorced Telugu Brahmin from US PR/CT Single/Widow/Divorcee girls. Pl. w.r.t. the following address.

**M9006111:** For an Arya Vysya physician, 26 yrs. 5'6 1/2", fair & good looking. Presently in USA. from US PR/CT girls. Pl. call brother at (201) 647-8426

**F9005073:** For a divorced in 10 days, employed girl, 38 yrs. 5'2", well educated, musician, and painter from settled gentlemen. Caste or region no bar. Pl. w.r.t. following address .

**F9005103:** For a Kamma girl completing research in microbiology, 27 yrs from Kamma Fair Tee-totaller, Healthy groom,Ph.D/Engr/MS, India/Abroad, over 5'4", below 32 yrs. Pl. Call (201) 422-7320.

**F9005113:** For a 37 yr. old widow with 10 year old son visiting U.S.A. from Telugu Brahmin divorced/widowed men. Pl.Call (609) 799-2175.

**F9005123:** For a Telugu Kamma girl, 28 yrs. 5'4", tall, doing MS in US from qualified individuals. Pl. Call (201) 249-9047.

**F9006132:** Sister invites correspondence for a Telugu Kamma Girl, 26 yrs. 5'3" tall, F1 Visa, from Kamma gentleman in US below 35 yrs. Pl. Call (301) 281-9130.

**F9006141:** For a beautiful Telugu Brahmin girl, 27 yrs. BA with Diploma in Computer Science, Lost husband, has 3 yr. old daughter. Has potential to become US PR. From professional, broad-minded South Indian Brahmin from abroad or India.

**F9006151:** For an Arya Vysya girl, 25 yrs. fair, slim and good looking from US PR/CT well placed boys, Pl. Call sister at (201) 647-8426

*************************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

*************************************

PR=Permanent Resident

CT=Citizen of US

-------------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

*************************************

NEWS

# China visitor: Both sides wrong

By LISA GAUMNITZ
Argus Leader Staff

The only signs of the Tiananmen Square massacre of four months ago are the young soldiers now patroling the area, a Rapid City teacher who visited China says.

Even the soldiers are primarily a token force because they are so young and inexperienced, Vijayalakshmi Ramakrishnan said. "Life is going on as if nothing had happened," she said.

She and her husband, a professor at South Dakota School of Mines and Technology, spent three weeks in China in August at the invitation of the government.

Ramakrishnan, an internationally recognized science teacher, is in Sioux Falls today to collect another award. Augustana College named her the science and math teacher of the year. She is also working on a book that uses South Dakota's natural resources to provide scientific information.

The couple had been planning to visit China in June, but the political unrest leading up to the June 4 massacre put the trip in limbo. The Chinese Red Cross once estimated that up to 2,600 people died as protesters clashed with armed troops in the square.

Two months later, the U.S. government said it was safe to travel there. The Ramakrishnans did, staying primarily in Beijing and Harban, a Russian-border city where her husband consulted with scientists.

Ramakrishnan said her observations and talks with workers and academians have shown her China has come to grips with the massacre and is moving on.

"The government was ruthless — no doubt about it," she said. But Ramakrishnan said the Western press didn't report the students' violence, either.



Vijayalakshmi Ramakrishnan

"The students were very violent, taking the soldiers and burning them alive, looting. Both sides have realized they were wrong."

The Chinese she spoke to are willing to put the massacre behind because the government has done so much for them. "They're not satisfied with what they have, but they realized they have much, much more than they had under the emperors," she said.

Relations between Western and Chinese universities have resumed. And though the college campuses are quiet now, Ramakrishnan said the Chinese still have a desire for greater freedom.

"I don't think the protest will die forever, but they realized it will take time and working through the proper channels — not violence."

# మనిషి తనం

— ఎ.వి.జి.యస్.మూర్తి

తెలుగు కళాసమితి - న్యూజెర్సీ ఉగాది కథల పోటీలో రూ. 300/-ల బహుమతి పొందిన కథ.

అప్పుడే తెలతెలవారుతోంది. వీధిలో ఏదో గోలగోలగా వుండడంతో రోజూ కంటే ముందే మెలకువ వచ్చింది. బయటి నుంచి రకరకాల గొంతులు గందరగోళంగా విని పిస్తోంటే — నిద్ర మత్తు వదుల్చుకుని బయటకి వచ్చి చూశాను. మా ఇంటికి కాస్త దూరంలో వీధి మలుపు దగ్గర వుండే చెత్తకుండీ — చుట్టూ జనం గుమిగూడి వున్నారు. ఆడా, మగా మొత్తం వీధి వీధంతా అక్కడే వుంది.

అందరూ ఏదో వింతను, విచిత్రాన్ని ఉత్సుకతతో చూస్తున్నట్లు అనిపిస్తోంది. రెండడుగులు ముందుకేసి చెత్తకుండీ లోకి తొంగిచూసి మళ్ళీ వెనక్కొస్తున్నారు. వాళ్ళ తరువాత ఇంకొకళ్ళు. చూసిన వాళ్ళు చూసినట్టు వెళ్ళిపోతుంటే మళ్ళీ కొత్తవాళ్ళు వచ్చి కలుస్తున్నారు. మొత్తానికి ఆ చెత్తకుండీ ఎందుకోగానీ చాలామందిని ఆకర్షిస్తోందని గ్రహించాను. అదేవిటో వెళ్ళిచూడాలని నాకూ అనిపించింది. కానీ ఉదయమే బయటికి పోయి ఆ రోడ్డువ పోయేవాళ్ళందరితోనూ కలవడం - అనవసరమైన



## అతను

ట్రింగ్....ట్రింగ్

ట్రింగ్....ట్రింగ్

సుజాత ఫోన్ దగ్గరికి వచ్చి రిసీవర్ అందుకుంది.

హలో సుజాతా స్పీకింగ్

హలో ఏం చేస్తున్నారు? ఆంగ్లంలో ప్రశ్నించింది అవతలి కంఠం.

ఆ గొంతు అతనిదేనని గుర్తించింది సుజాత.

మీ గొంతు చాలా తియ్యగా వుంటుంది.

సారీ.... రాంగ్ నంబర్. రిసీవర్ క్రెడిల్ మీద వుంచింది సుజాత. గత నాలుగు రోజులుగా రోజుకు కనీసం ఆరు సార్లయినా ఫోన్ చేస్తూ తనని విసిగిస్తున్నాడు. ఎవరతను? ఎందుకిలా తనని వేధిస్తున్నాడు? సుజాత మనసు పరిపరివిధాల ఆలోచిస్తోంది. ఇక ఉదాసీనం వహిస్తే లాభం లేదు. భర్తకి ఈ విషయాన్ని తెలియజేయాలనుకొంది.

ఆ రోజు భర్తతో ఆ రాంగ్ నంబరు ఫోన్ గురించి వివరంగా చెప్పింది. సుజాత చెప్పినదంతా విన్నాడు ఆమె భర్త భరత్. త్వరలో ఈ సమస్యని పరిష్కరిస్తానని సుజాతకి ధైర్యం చెప్పాడు.

*　*　*

భరత్ వెస్ట్ జర్మనీ సైమన్ కంపెనీలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆ రోజు సుజాత ఆనందానికి పట్టి పగ్గాల్లేవు. ఆమె ఆనందానికి కారణం— ఆ ఇంట్లో కొత్తగా అమర్చబడిన ఫోన్. కొత్తగా అమర్చబడిన ఆ కొత్తరకం ఫోన్‌ని సుజాత భర్త పనిచేసే కంపెనీ వారు కనిపెట్టినందువల్ల ఆమెకు మరింత గర్వకారణంగా వుంది. సుజాత ఆ ఫోన్‌ని చేతితో పదేపదే తడుముతూ మురిసిపోతూండగా—

ట్రింగ్.... ట్రింగ్....

విషయాల పట్ల ఆసక్తి కనపరచడం నా స్వభావానికే విరుద్ధం. అందుకే నా కాలు ముందుకు కదల్లేదు. గేటు దగ్గరే నిలబడి అలా చూస్తూ వున్నాను.

దొడ్లోంచి రాములమ్మ — ''అంట్లేయండమ్మగోరూ ...'' అని పిలిచేసరికి లోపలికెళ్ళాను. రాములమ్మ మా ఇంట్లో చాలాకాలం నుంచీ పని చేస్తోంది. నిజాయితీ గల మనిషి. పని కూడా శుభ్రంగా, ఎక్కడా వంక పెట్టడానికి వీల్లేకుండా చేస్తుంది. ఎంత పని చెప్పినా విసుగుదల లేకుండా చేస్తుంది. అదుంది కాబట్టి సరిపోయింది, లేకపోతే ఈ పిల్ల వెధవలతో నా వల్ల అవుతుందా ... ఇంత చాకిరీ చేసుకోవడం? ఏదైనా నా అంతట నేనిస్తే తీసుకుంటుంది తప్ప అది కావాలని ... ఇది కావాలని అడిగే మనిషి కాదు. పెద్దదైంది. ఓపికలేక ఎక్కువిళ్ళల్లో పనికి వప్పుకోదు. పిడికెడు మెతుకులు పెట్టినా సంతృప్తిపడి గొడ్డు చాకిరీ చేసే రాములమ్మ లాంటి పనిమనుషులు ఈ రోజుల్లో ఎవరికి దొరుకుతారు! అయినా నేను కూడా చూసీ చూడకుండా ఇస్తూనే వుంటాను ఏదో ఒకటి. మొన్నటికి మొన్న జ్వరమొచ్చి ఖాయిలాపడితే మందూ మాకూ నేనే చూశాను. ఇంకో ఇంట్లో అయితే దానికి మాత్రం ఇలా సాగుతుందా? అందుకే కనిపెట్టుకుని పడుంది ఏళ్ళతరబడి.

రాములమ్మ చేత ఒకదాని తరువాత ఒకటి పని చేయిస్తూనే అవకాశం వచ్చినప్పుడల్లా గుమ్మంలోంచో, కిటికీలోంచో రోడ్డువైపు చూస్తూనే వున్నాను. ఇంకా జనం తగ్గలేదు. పాత మొహాలు పోయి కొత్త మొహాలు కనిపిస్తున్నాయి. 'ఏమిటో అక్కడ!' అనుకుని ''ఇదిగో ... రాములూ! గిన్నెలు తోమాక గుడ్డలుతికేయ్ ... ఇప్పుడే వస్తాను'' అంటూ వెళ్ళి మళ్ళీ గేట్లో నిలబడ్డాను.

పక్కింటి వాళ్ళ పదేళ్ళ పిల్ల తెల్లారిందగ్గర్నించీ చెత్తకుండీ దగ్గరే తారట్లాడి ఇదిగో ఇటే వస్తోంది. దాన్నడిగితే సరి, ఏమిటో తెలుస్తుంది.

''ఇదిగో పద్మా ... ఏమిటే అక్కడ గోల ... ఎందుకంత మంది జనం మూగారు?'' అనడిగాను మెల్లిగా. ఆ పిల్ల - ''ఆంటీ ... మరే ... అక్కడ చెత్తకుండీలో ఎవరో పాపాయిని పడేసిపోయార్ట ... అందరూ చూస్తున్నారు'' అంటూ కళ్ళింత చేసుకుని చెప్పి తుర్రుమంది.

'అయితే సంగతదన్నమాట! ఏ దిక్కుమాలిందో కనిపడేసి పోయుంటుంది ... ఛీ ... ఛీ ... అదసలాడదేనా ... ఎలా మనసొప్పిందో ... పాపం పసిబిడ్డని పారేయడానికి ... ఆ ... ఏముంది ... వళ్ళూ పై తెలీక ఎవడితోనో తిరిగుంటుంది ... తీరా మునిగాక వదుల్చుకు పోయుంటుంది.'

''ఇదిగో తాయారూ ... ఏవిటే విశేషం ...''

''ఆ ... ఏముంది ... మామూలు కథే ... మొన్న రాజమహల్ థియేటర్ దగ్గర కూడా ఇలాగే జరిగిందట ... ఎవరో చెత్తకుండీలో పసికందును పారేసి పోయారు ... ఆడపిల్ల ... ఎంత చక్కగా వుందనుకున్నావ్ ... చూస్తుంటే జాలేస్తోందనుకో ...''

''ఎవరో ... ఏమిటో...''

''బాగానే వుంది ... ఎవరో తెలిస్తే ఇంకనే ... ఏ నీతిమాలిందో అక్రమ సంతానాన్ని వదుల్చుకుంది. ఇలాంటి వాళ్ళ వల్ల కదూ ... ఆడవాళ్ళకి చెడ్డపేరు...''

తాయారు వెనకే వచ్చింది మరొకావిడ.

''అయినా అదేం పనే ... పురిటి కందు కదా ... ఏ కుక్కలో పీక్కు తింటే ఏం కావాలి ... ఏ అనాథాశ్రమం ముందో పడేస్తే వాళ్ళే చూసుకునే వాళ్ళు కదా...''

''ఆ ... మరే ... కలికాలం ... ఆడవాళ్ళు కూడా ఇలా తయారవుతున్నారు.''

దోవనపోయే వాళ్ళంతా తలో విధంగా వ్యాఖ్యానించుకుంటూ వెళుతున్నారు. పసిబిడ్డ పట్ల ఎంతో జాలి, కనికరం వాళ్ళ మాటల్లో తొణికిసలాడుతున్నాయి. కొందరు తల్లులైతే మనసు కరిగి కొంగులతో కన్నీళ్ళొత్తుకుంటూ పోతున్నారు.

''పనయింది ... వస్తానమ్మా!'' అంటూ బయటికి వచ్చిన రాములమ్మ అందరి మాటలూ విందిలా వుంది. అటు పరుగెత్తింది నేను పిలుస్తున్నా వినిపించుకోకుండా.

నేను దూరం నుంచి చూస్తూనే వున్నాను. ఈ ముసలి పీనుగ గుంపులోంచి దారి చేసుకుంటూ చెత్తకుండీ దగ్గరకు పోయింది. అందరూ నివ్వెరపాటుతో చూస్తుండగా పసిబిడ్డని తీసుకుని అదిగో గబగబా ఇటే వచ్చేస్తోంది. నా గుండె దడదడలాడింది. 'దీనికిదేం పోయే కాలం ... చెత్తకుండీలో బిడ్డని తీసుకుని ఇటొచ్చేస్తోంది?'

ఈసారి రాములమ్మ 'సెంటరాఫ్ ఎట్రాక్షన్' అయింది.

''ఇదెవరు!? ఆ పిల్లతో దీనికేంటి సంబంధం? ... అలా తీసికెళ్ళి పోతుందెక్కడికి ... పెంచుకుంటుందా ... ఏమో ... ఏమఘోరిస్తుందో ... ఎలా అయినా చావనీ ... ఎవరో ఒకరు తీసుకెళ్ళడమే మంచిది ... కుక్కలో, కాకులో పీక్కుతిన్నా చూసి చావలేము ఇటువంటివి ...'' అనుకుంటూ పోతున్నారు కొందరు మా ఇంటి మీదుగా.

చెత్తలోంచి వెచ్చని చేతుల్లోకి మారేసరికి బిడ్డకి ఆకలి తెలిసినట్టుంది. కేరు కేరుమంటూ రాగం తీస్తోంది.

రాములమ్మ గుండెల దగ్గరగా పొదువుకుని మా గుమ్మం దగ్గరకు వచ్చింది. తెలియని జుగుప్సతో నా వళ్ళు జలదరించింది.

''ఏవిటే ఇది ...'' గద్దించి అడిగాను.

రాములమ్మ బిడ్డ వంక జాలిగా చూసి - ''ఏ తల్లి కన్నదో నమ్మా ... దిక్కు తోచక ఇట్లా వొగ్గేసి వుంటది ...'' అంది.

''అయితే ... దారినపోయే దానివి ... నువ్వు నెత్తినేసుకుంటావా ... ఎవరికీ పట్టంది నీకెందుకు?''

''అట్టాగంటే ఎట్టాగమ్మా ... వోరో వొకరు సేరదీస్తేనే బిడ్డ పేనం ఏం కావాలి ... కూసిని పాలు పోయండమ్మా ... ఆకలవుతోందిలా వుంది బిడ్డకి.''

''బాగానే వుంది ... నీకో దానికి దిక్కులేదు గానీ ... ఇదొకటా ... సాకటం నీ వల్లవుతుందనుకుంటున్నావా!?''

రాములమ్మ చిన్నగా నవ్వి అంది.

''సాకటానికి ఏటుందమ్మా ... మా బోటోల్లని వోరు సాకుతారు ... అయన్నీ కలిగినోల్ల బిడ్డలకి ... భగమంతుడే గాలి, నీరు పోసి పెంచుతాడు ... మీ బోటి తల్లులు రెండు మెతుకులు ఇదిపితే పేనం నిలుస్తుంది ...''

దాని మాటలు ఆశ్చర్యంగా వింటూ నిలబడిపోయాను. 'నిజమే ... ఆ చెత్త కుండీల చుట్టూ మూగ జీవాలతో కలిసిపోయి ఎన్ని ప్రాణులు సహజీవనం చేయడం లేదు ... వాళ్ళందర్నీ ఎవరు పెంచుతున్నారు ... ఎవరు పోషిస్తున్నారు!'

ఇంతలో మా బాబు ''రాములమ్మా ... ఇవిగో పాలు'' అంటూ గ్లాస్‌తో పాలు తెచ్చిచ్చాడు.

''మా బాబే...'' అంటూ రాములమ్మ క్రింద కూర్చుని బిడ్డ నోట్లో చుక్క చుక్కగా పాలు పోస్తోంది.

గుక్కెడు పాలతో బొజ్జ నిండి అప్పుడే కేరింతలు కొడుతున్న పసిపాపను విస్మయంగా చూస్తున్నాను. ఈసారి అదేమిటో చిత్రం! ఆ దృశ్యం నా కంటికెంతో సుందరంగా కనిపిస్తోంది. ఆ పసిగుడ్డు మనుషులకు పుట్టిందిగానూ, రాములమ్మ మనిషిగానూ సహజంగా కూడా కనిపిస్తోంది. అంతకు ముందు జుగుప్స, అసహ్యం కలిగించిన దృశ్యం అదృశ్యమైపోయింది.

*

నైతిక విలువలను అక్షరాలా పాటిస్తున్నవాళ్ళముగా మనల్ని మనం 'ఫోకస్' చేసుకుంటూ, లోకమంతా ఎంత నీతిమాలినదైపోతున్నదో చెప్పుకుంటూ ఆత్మసంతృప్తి పొందుతుంటాము. నిజానికి 'మనిషితనం' కోల్పోనివాళ్ళు యీ మాటలతో అవసరం లేకుండానే తాము మనుషులమని రుజువు చేసుకుంటూ వుంటారు.

''కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?''

ఉలిక్కిపడింది సుజాత. వెంటనే సర్దుకుని రిసీవర్ అందుకుంది.

హలో....

హలో! హౌ ఆర్ యు? అతను ప్రశ్నించాడు.

మీ తియ్యటి గొంతు వినాలని మీకు ఫోన్ చేస్తున్నా. మళ్ళీ అతనే అన్నాడు.

సుజాత కళ్ళు టి.వి. స్క్రీన్‌పై కనిపిస్తున్న ఆ వ్యక్తిని పరిశీలిస్తున్నాయ్.

ఈ రోజు మీరు చాలా ఆనందంగా కనిపిస్తున్నారు. అందుకు కారణం....

మీకీ సంగతి తెల్సా? అతని మాటలకి మధ్య అడ్డుతగుల్తూ ప్రశ్నించింది సుజాత.

ఏ సంగతీ? అతను సందేహం వెలిబుచ్చాడు.

అదే! మీరు రోజూ ఇలా ఫోన్ చేసి నన్ను విసిగిస్తున్నారు.

అయాం సారీ. ఆ రోజు ఫోన్‌లో మీ తియ్యటి గొంతు విన్నప్పటినుంచీ మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తోంది. టి. వి. స్క్రీన్‌పై మిమ్మల్ని చూడగానే మీరు ఇండియన్స్ అని గుర్తించాను.


ఉలిక్కిపడింది సుజాత.

అతను చిరునవ్వు నవ్వాడు.

భారతీయులన్నా భారతీయ సంస్కృతి అన్నా అమితంగా ఇష్టపడతాను. నేను వెస్ట్ జర్మనీ సైమన్ కంపెనీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను. మీవారు పని చేసేది కూడా ఆ కంపెనీలోనేగా; మీ కంటే ఒక వారం రోజులు ముందుగా మా ఇంట్లో టి వి. ఫోన్ అమర్చాం. నా పేరు జిమ్మర్. నేను జర్మన్‌ని. బైదిబై ఈ వీక్ ఎండింగ్‌న మా యింట్లో పార్టీ వుంది. మీరు తప్పక రావాలి. నేను నా మిసెస్ కలిసి రేపు సాయంత్రం సిక్స్‌థర్టీ (6-30)కి మీ ఇంటికి వస్తాం. ఇన్విటేషన్ ఇవ్వటానికి. భరత్‌గార్కి మా కంపెనీలోనే ఇన్విటేషన్ అందించేస్తానులెండి. మిమ్మల్ని (ఇంతవరకూ) విసిగించినందుకు మరోసారి సారీ చెప్పుకుంటున్నాను. మరిక ఫోన్ పెట్టేస్తున్నాను. టి. వి. స్క్రీన్ బ్లాంక్ అయిపోయింది.

*(ఇందలి పాత్రలు కల్పితం)*

—మణిశ్రీ




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# TELUGU FINE ARTS SOCIETY

is proud to announce

The Carnatic Vocal Concert by
DR.(MISS) RADHA VENKATACHALAM
sponsored by CMANA

**July 29, 1990 - 2:00 - 5:00 PM**
**Community Church of Teaneck**
**260 Elm Ave. Teaneck, NJ**

Donation: $5 ( Children under 16 free)
For Info: (201) 334-4586, (201) 262-7151

Dr. Radha Venkatachalam is a unique Telugu Musician - Ph.D. in Music from Delhi University and "Sangeet Acharya" doctoral title from Akhila Bharatiya Gandharva Maha Vidyalaya Mandal - A student of Sri T. R. Subrahmanyam - 'A' grade broadcaster in AIR - Won acclaim in the TV National Program - Her style combines feminine melody and masculine weight, with mastery in all respects - Won fellowship for research on Pallavis - Won Preksha Puraskar Award as the most brilliant young musician of the year 1985 by the Jawaharlal Nehru Trust.

**Directions:** 1. From Route 4 East or West: Take River Road Exit to Teaneck campus of Fairleigh Dicknson Unviersity. Follow signs to River Road, m,ake a right turn at the light towards Bogota onto River Road. Go past the first light (major intersection of Cedar Lane & River Road with four gas stations in four corners). Make a left into North Street (third road on the left only) Go 2-3 blocks upto Elm Ave. Chruch is on the right side. Enter Friendship Hall through North Street Entrance. Please find parking on the streets and shoppers' lots nearby.
2. From New York City via G.W. Bridge: Take Route 4 West. Follow #1 above.
3. From New York City vial Lincoln Tunnel: Take Route 3 West to 17 N to Route 4 East and follow #1
4. From Points South: Take NJTP to GS Parkway and follow #5 or take exit 16W to Route 3W to Route 17N to Route 4 East and follow #1.
5. From GS Parkway North: Take Exit 161 to Route 4 East and follow #1.
6. From GS Parkway South: Take Exit 163 to Route 17 Southe to Route 4 East and follow #1.

**Important Note TFAS Members:**
**We know that we have a picnic at 10 AM on July 29th. This is such a great opportunity you may want to go the the picnic (See P. 5 of this issue) and attend this Music Concert too. We are sorry that this conflict could not be avoided since CMANA concert and TLCA Picnic (in cooperation with TFAS) dates were decided well in advance and could not be changed. ..................................TFAS.**

# TELUGU FINE ARTS SOCIETY

delightfully presents

**Vinayaka Pooja, Entertainment & Anand Bazaar**
**on Sunday, August 26, 1990 at**
Franklin High School, Hamilton St. & Franklin Blvd., Somerset, New Jersey.

Tentative Program:
12.00 - 12.45 PM: Vinayaka Pooja
2.00 - 5.00 PM: Variety Program consisting of Music, Dance, Skits etc.
1.00 - 5.00 PM: Stalls of Food, Sarees, Silks Jewelry etc.

## ADMISSION FREE

For Participation: Srilata Rao (201) 755-7512, Mahesh Saladi (718) 956-9151, Vendors: Murty Bhavaraju (201) 334-4586, Krishna Vemuri (201) 249-8468.


తవ్వడం మొదలెట్టాడు. అలా రెండు గంటలు ఇపక తవ్వీ తవ్వీ స్నానం చేసి ఇంటికొచ్చి రాత్రికి శుభ్రంగా భోంచేసి పడుకున్నాడు.

పెళ్ళి భోజనాలలో తలుపు వారగా కూర్చునేవాడు అప్పం భొట్లు. స్వయంగా వెళ్ళి మూడు విస్తళ్ళు కలిపి కుట్టుకుని తెచ్చి వేసుకునేవాడు. గోకర్ణంతో పప్పుతెచ్చిగరిటెతో వడ్డించబోతే "వెధవ గరిటలు తీసెయ్!" అని గోకర్ణం వొంపించేవాడు. నేతి ఝూడీతో నెయ్యి వడ్డిస్తుంటే వేళ్ళ సందున ఎన్ని లోయలుండేవో తెలియదు. చేతిలో నెయ్యి కన్పించేది కాదు. ఝూడీ ఖాళీ అవవలసిందే. కూరల పళ్ళాలు, పప్పు గిన్నెలు, పులిహోర పళ్ళాలు, పులుసు బకెట్లు అన్నీ అప్పం భొట్లు దాకా వచ్చి ఖాళీ అయి వెనక్కు వెళ్ళవలసిందే. ఆఖర్న లడ్డూల బుట్ట వస్తే గాలికోసం "ఉస్" అన్నట్లు ఎంగిలి నెయ్యి జాడించి, ఆ నెయ్యి బుట్టకు తగలగా 'అంటయింది ఇంకెందుకు పనికొస్తాయి' అని బుట్టెడు లడ్లు విస్తట్లో వొంపించుకునేవాడు.

అలా సాగిపోయిన అప్పం భొట్ల ఆఖరి దశలో కరువొచ్చింది. పెద్దవాడైనా, జఠరాగ్ని తగ్గినా జిహ్వ చావలేదు. "మూడు వీశెల వంకాయ కొని ముక్కోంకాయ కూర చేయించి, అరవోలెడు నెయ్యి వడ్డించగా నేను భోంచేస్తుంటే చూసి వినోదించేవారు శోభనాద్రిగారు. ఇప్పుడా సదుపాయం ఏదీ?" అని విచారించేవాడు. పోతూపోతూ అప్పం భొట్లు కొడుకుని పిలిచి చెప్పాడు. "పేరయ్యా నా తద్దినానికి మంచి తిండిపుష్టి ఉన్నవాణ్ణి భోజనానికి పిలవరా!"

అప్పం భొట్లు పోయిం తర్వాత పేరయ్యకి తండ్రిలాంటి తిండిపుష్టి వున్నవాడు కన్పించలేదు. వున్నా అలా పెట్టగల తాహతూ కుదరలేదు. అతని మనవలకీ, మునిమనవలకీ అప్పం భొట్ల ఆహార లీలలు చెప్పుకోవడమే మిగిలింది.

అమెరికా కార్టూన్ - సురేంద్ర, శ్రీనివాసరావు - BRONX, NY



LETTER FROM THE PRESIDENT

Dear Members/Guests:

I was proud to be a member of TFAS during my recent trip to India. Many Telugu people know TFAS because of the short story competition we sponsor in Andhra Jyothi. They are also aware of the Dr. K.V. Rao-Jyothi Rao award, the large number of artists hosted by us during the last six years and our other activities. Dr. Vamsee Ramaraju, Founder-Secretary of Vamsee Art Theatres, came to know that I was in Hyderabad and in a short time arranged a get-together with their members. Dr. C. Narayana Reddy, Vice Chancellor of Telugu University praised our Association and gave me a memento on behalf of Vamsee Art Theatres. He was followed by talks by Vasireddi Seethadevi, Dyvagna Sarma and B. V. Pattabhi Ram. They admired that we in the United States are doing a great job supporting our culture.

I followed these talks with my own story of TFAS and how we came a long way under the two previous Presidents and their Trustees with support from many members and guests. Telugu Jyothi in particular, added an enviable literary dimension to TFAS. I also commented that we have community and youth activities but we need to do more in those areas. My talk was followed by many questions and comments from the audience (about 40 attended). They asked TFAS to provide help needed to students coming from India. They also requested us to help inquiring about brides and bridegrooms who visit India looking for a suitable match (when they asked me if we can provide a "ratings of bridegrooms" service, I said I have to consult our lawyers!) Dr. Vamsee Ramaraju said he would help as necessary in communicating with TFAS. An interesting comment made was that continuation of Indian culture in US would have a better chance if our sons and daughters find their life partners in India who have good cultural exposure. We also covered other topics related to Telugu speaking by our children, the TANA conference, dot-busters, etc.

During my trip to India, the remaining trustees with help from Ramakrishna Chalikonda, Kidambi Raghunath and Prabha Maruvada arranged the Kuchipudi dance program on June 1. This was arranged at TANA's request in shrot notice and, thanks to all those who attended, it was a success in raising funds for AP cyclone relief. Each of the efforts such as this appears too small considering the enormous damage the cyclone caused and the aid in millions of dollars needed. But it is encouraging to find that many non-resident Indians feel the responsibility to help in any way they can. The cyclone not only resulted in property loss but also caused enough damage to land and crops that many became destitutes. They have to build a home and also find a job, a problem that cannot be solved by money alone.

Changing the topic, on June 30, 1990, we conducted the awards ceremony to present the Dr. K. V. Rao-Dr. Jyothi Rao award to Dr. Bezawada Gopala Reddy. Honorable Mr. P. Upendra, Union Minister of Information and Broadcasting, presided over the event. Mr. S.P. Balasubramaniam, the well-known singer, introduced Dr. Reddy. Consul General Mr. Rajendra Kumar Rai presented the award check of $2,000 ($1,500 from Dr. K.V. Rao-Dr. Jyothi Rao and $500 from Dr. Chalapathi Rao Somayajula of Colorado Springs, CO, our life-member). Mr. Upendra presented the TFAS plaque. Each of the guests gave very interesting speeches that brought back the Indian Political and Literary events over many decades. After all, Dr. Reddy, having born in 1907, has seen all the decades of the 20th Century and still has energy and enthusiasm to tell us a lot of history. Before the awards ceremony, we enjoyed the flute by Vemuri Dwarakanath, and lite music Geethanjali group led by Ram Ammanamanchi. The comedy drama, "CHANCE" as the last event created good laughter among the audience. The program turned out too long due to some unavoidable delays (Mr. Murphy of Murphy's Laws fame, seems to get us every time, and we seem to forget to pay attention to him in our plans)! This program was conducted in cooperation with TLCA and a large number of people complimented us for this gesture.

Murty P. Bhavaraju
President - TFAS.

==============================

TFAS thanks the following volunteers who helped us on June 30, 1990.

1. Krishna Dama, 2. Srilata Rao, 3. Simantini Kauta, 4. Vijaya Saladi, 5. Prema Srisailam, 6. Savithri Jonnada, 7. Lakshmi Bandaru, the families of 8. Amba Rao, 9. Bhavaraju, 10. Ammanamanchi, 11. KV Rao, 12. Kidambi Raghunath, 13. Dama, 14. Maruvada and others.

---

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి (1989 రాజాలక్ష్మీ అవార్డు గ్రహీత) తెలుగు కళా సమితి జూన్ 30, 1990 న న్యూయార్క్ లో డా. కే. వి. రావు - డా. జ్యోతిరావు అవార్డు ($1500 నగదు కే.వి.రావు దంపతుల ద్వారా, $500 శ్రీ సోమయాజుల చలపతిరావు ద్వారా) ను న్యూయార్క్ లోని ఇండియన్ కాన్సల్ జనరల్ శ్రీ రాజేంద్ర కుమార్ రై సమర్పించారు. కేంద్ర సమాచారమంత్రి శ్రీ ఉపేంద్ర గారు తెలుగు కళా సమితి జ్ఞాపికను బహూకరించారు. శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు బహుమతి గ్రహీతను పరిచయం చేశారు. శ్రీ గోపాలరెడ్డిగారు బహుమతి నిచ్చినవారికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ 83 సంవత్సరాల జీవితంలో జరిగిన విశేషాలను వివరించారు.. అందులో మనం నేర్చుకోవలసినవి ఎన్నో వున్నాయి. తె.క.స. అధ్యక్షులు కార్యక్రమం ప్రారంభించగా, [illegible] ప్రార్థనాగీతం [illegible] గీతాంజలి ద్వారా [illegible] ఆరంభమయింది. శ్రీ [illegible] గానం, "ఛాన్స్" నాటిక, వేమూరి ద్వారకానాథ్ వేణుగానం, [illegible] మనోహర సంగీత [illegible] తెలుగు [illegible] గారు.

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

# చేదుమాత్ర — పెద్దిభొట్ల సుబ్బరామయ్య

గేటు తీసిన సవ్వడి వినిపించి తల ఎత్తి చూద్దును కదా, మా వామనరావు నెమ్మదిగా లోపలికి వస్తున్నాడు. చాలా నెమ్మదిగా నడిచి వచ్చి దిగులుగా కుర్చీలో కూలబడ్డాడు.

నేను ఆశ్చర్యపోయాను. వాడెప్పుడూ అలా దిగాలుగా మొరోజుగా వుండడు. నిరంతరం ఫ్రెష్‌గా గాలికొట్టిన బెలూన్‌లాగా హుషారుగా నవ్వుతూ పేలుతూ తుళ్ళుతూ దొర్లుతూ వుండడం వాడి నైజం. చేస్తున్నది చిన్న తాత్కాలిక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగమైనా వయసువల్ల, నిష్పూచీవల్ల, తల్లిదండ్రులకు ఒక్కడే ముద్దుల కొడుకు కావడంవల్ల వాడు ఆడింది ఆట పాడింది పాట. మొన్న తొమ్మిదో తారీకునేకదా, వాడు రోజంతా ఊహల సీమ టపాకాయల గుత్తిలాగా హుషారుగా పేలిపోతూ కనిపించాడు? అంతేకాదు నిన్నటికి నిన్న, రాత్రి పదిగంటలు దాటిన తర్వాత సెంటర్లోవాణ్ణి ఎలాటి స్థితిలో చూశాను!

జనవరి తొమ్మిదో తారీకున ఉదయం మా యింటికి వచ్చి రేడియోకు అంటుకుపోయి కూర్చుని చెవుల్లో యింకేమీ దూరనీయకుండా హుషారుగా ఊగిపోతూ కూర్చోలేదూ? రేడియోలో "రహితన్నా! దేహోవుకు సృష్టించిన భూమికి శిస్తేమిటన్నా? నెహేటితో దాన్ని రద్దుచేస్తున్నాం" అన్న అరుపులు వినిపించేసరికి అదిరిపడి "విప్లవం.. మహావిప్లవం.. ఈ దెబ్బతో కమ్యూనిస్టులు కూడా చిత్తయిపోయినట్టే.. జై.. జై.." అని పెడబొబ్బలు పెడుతూ కుర్చీలోనుంచి కింద పడిపోయి ఆనందంతో కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. నేను కల్పించుకుని "అది విప్లవమూ కాదు. నీ మొహమూ కాదు. ఇంతకు ముందే మన పాత అసమర్థపు ఆత్మగౌరవం లేని ప్రభుత్వం చిన్న మాగాణి, మెట్ట కమతాలకు శిస్తు రద్దు చేసింది. ఇప్పుడీ శిస్తు రద్దువల్ల బాగా కలిగిన భూస్వాములకు మాత్రమే లాభం.. అదీ ఎంత. కొంచెంమాత్రమే...." అంటూ వుంటే నన్నొక అబద్ధాల పుట్టని చూసినట్టు చూశాడు.

అప్పుడే మా యిల్లు గలావిడ కల్పించుకుని "పల్లెలో భూమిని దేవుడు సృష్టించాడని శిస్తురద్దు చేశారు. బాగానే వుంది. మరి బస్తీల్లో పట్నాల్లో భూమిని ఆ దేవుడు కాదా సృష్టించింది? దీనికీ పన్ను రద్దు చేస్తారా?" అని అడిగింది. ఆమె ధర్మాకాలపు పిచ్చి మాలోకమనుకోండి.

మళ్ళీ నిన్నటి రాత్రి పది గంటల తర్వాత ఆ సెంటరు సెంటరంతా మా వామనరావు వైపు శాల్తీలతో భయంకరంగా, భీభత్సంగా కలకలలాడిపోయింది. నేనప్పుడే బస్సు దిగివస్తూ చూశాను. ఆ సెంటర్లో నిలువెత్తు వేదికమీద రికార్డు డాన్సులు జరుగుతున్నాయి. ఆ ప్రదేశమంతా ఈలలతో కేకలతో రణగొణధ్వనితో కురుక్షేత్రంలాగా కుంభమేళాలాగానూ కలకలలాడిపోతోంది.

ఒకడు విశ్వవిఖ్యాత నటసార్వభౌముణ్ణీ, వేరొకడు 'నటసామ్రాట్'నూ అనుకరిస్తూ వొంటిమీద దుస్తులే గమనించని ఆడ శాల్తీలతో గంతులేస్తూ వుంటే ముందు వరుసలో కూర్చుని ఆవేశంతో ఊగిపోతూ దర్శనమిచ్చిన వాడు వామనరావే కదా? నేనూ రోడ్డు మూయబడి వుండడంచేత కొద్దినిముషాలక్కడ నిలబడక తప్పిందికాదు. మరి ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఆ వేదికమీద వి.వి.న. సార్వభౌముణ్ణి అనుకరిస్తున్నవాడు యథాశక్తి కప్పలాగా గంతులేస్తూ ఆ అమ్మాయి తొడలమీద కాళ్ళువేస్తూ దగ్గరికి లాగి హత్తుకుంటూ బాగానే అనుకరిస్తున్నాడనిపించింది చెపొద్దూ!

మరియిప్పుడు వామనరావు వాలకం ఇలా వుందేమిటి? ఏమయింది వీడికి?


నెమ్మదిగా "ఏమిటలా వున్నావు?" అని అడిగాను. అంతే కళ్ళనీళ్ళ పర్యంతం అయి "మా నాన్న వచ్చాడు రాత్రి" అన్నాడు! "వచ్చి?" అన్నానేను. "వెళ్ళిపోయాడు పొద్దున్నే" అన్నాడు. "అదే చెప్పు.. ఆయన రావడం, వెళ్ళడం మధ్య ఏం జరిగింది?" "మా వూళ్ళో మాకు మూడెకరాల పొలం వుంది కదా? ఆ పక్కనే ఒక మోతుబరి ఆసామికి పద్దెనిమిదెకరాల పొలం వుంది. ఒకటే ఖండం. ఆయనకు ఆరుగురు కొడుకులు, ఐదుగురు కూతుళ్ళు, అల్లుళ్ళు. ఇతర్లూ అంతాగొప్ప బలగం. ఆ వూళ్ళో వాళ్ళకు తిరుగులేదు."

"ఇప్పుడు వాళ్ళ సంగతి ఎందుకు? నీ సంగతి ఏమిటో చెప్పు" వామనరావు చెప్పలేకపోతున్నాడు. గుటకలు వేస్తున్నాడు. ఇంతలో లోపలినుంచి కాఫీ వచ్చింది. అందుకుని దిగులుగా చప్పరిస్తూ కూర్చుని నేల చూపులు చూస్తూ, మధ్య మధ్య ఇంటి పైకప్పువంక చూస్తూ ముక్కలు ముక్కలుగా వృత్తాంతమంతా చెప్పాడు. ముక్కలన్నీ కలిపితే ఇలా తయారవుతుంది కథ-

అలా వాళ్ళ పొలం పక్కన బలవంతుడూ, ఐశ్వర్యవంతుడు. కులం వగైరాలచేత కూడా శక్తిమంతుడూ పలుకుబడి కలవాడు ఒకడున్నాడు. ఒకరోజు ఉదయం వామనరావు తండ్రి—అసలే పిట్టంతమనిషి—పొలానికి పోతే గట్టు నాలుగడుగులు లోపలికి జరిగివుంది. మూడోరోజు చూస్తే ఆరడుగులు జరిగివుంది. ఆరోరోజున ఇంకా కుదించుకుపోయివుంది ఆయన కళ్ళు తలా తిరిగిపోయాయి. "ఇదేమి అన్యాయం" అని వాళ్ళ యింటికి పరుగెత్తుకుంటూ వెళ్ళి అడిగితే ఆ పెద్ద మనిషి ముందు అంతా అబద్ధమనీ, కళ్ళు చెదిరాయేమోననీ బుకాయించి, ఆతర్వాత నవ్వులకు పడ్డాట్ట. "అయినా బూమీ, నీరూ, గాలీ ఇయన్నీ ఎవడబ్బ సొమ్ము పంతులూ? దేహేవుడు సృష్టించిన ఈ బూమి నాదనీ నీదనీ అనడం తప్పుకదా? అలాగని నేననడంలేదు. మన ముక్యమంత్రిగారే అన్నారు పోనీ, దానికి నువ్వు శిస్తు కట్టావా? నేన్జూడు పందొమ్మిదెకరాలకు సచ్చిచెడి పస్తులుండి శిస్తులు కట్టాను. పుట్టినప్పటాల నించీ.. ఇహ.. ఇప్పుడు.. మిగిలిందే నీదనుకో.. దేనికైనా తృప్తి లేకపోతే సుకంలేదు పంతులూ!" అన్నాడు.

వామనరావు తండ్రి లబలబ లాడుతూ మొత్తుకుంటూ కరణం దగ్గరికి పరుగెత్తుకు పోయాడు.

మిగతా 27వ పేజీలో


and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:

**Bank of Baroda**
(A Government of India Undertaking)
1, Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

*subject to RBI regulation

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# ఉష్ణం-ఉష్ణేణ శీతలః (1985 విశ్వసాహితి పోటీలలో బహుమతి పొందిన కథ)

శ్రీమతి కె. సరోజ TORONTO, CANADA

అది డిసెంబర్ నెల

మధ్యాహ్నం రెండు గంటలయినా కాకముందే ఏదో ముంచుకు పోయినట్లు చీకటి కమ్ముకుంది.

వర్షం ఏకధారంగా-కాకపోయినా విశ్రాంతి-అన్నది లేకుండా సంవత్సరం పొడుగునా సామాన్యుడి సణుగుడిలాగా పడుతూనే వుంటుంది. శరీరంలో ఏ అవయవానికి ఆ అవయవం విడివడేట్లా ఎముకలు కొరికే చలి అప్పుడప్పుడూ విరిసే విధియని వన్నెకాంతుల్లా పడే స్నో.

సర్వకాలం సర్వావస్థల్లోనూ సూర్యభగవాన్ని తన బిగి కౌగిలిలో బంధించే మబ్బులూ.

సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అన్నారు కాని పూర్వులు, ఉదయిస్తేగదా! అస్తమించడానికి ఉదయించగలిగే హక్కునే సంపాదించుకోలేని ఆ సూర్యుడికి మరే హక్కూ లేదు ఈ దేశంలో

ఆలోచిస్తూ గ్లాస్ విండోలో నుండి వెలుపలకు చూస్తోంది స్వప్న సుందరి.

ఆమె ఆలోచనలు ఉవ్వెత్తున ఎగిరిపడే సముద్ర తరంగాల్లాగా ఆమెను నిలవనీయడంలేదు

స్వప్న ఇండియా వదలి అప్పుడే అయిదేళ్లైంది.

ఆమె భర్త హరినారాయణ ఓ సంస్థలో ఇంజనీరు. అతనిది చాలా పెద్దకుటుంబం చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళూ, తమ్ముళ్ళకు చదువులూ, తల్లీ, తండ్రీ అందరి బాధ్యత అతనిదే.

హరి చాలా నెమ్మదస్తుడు బరువు బాధ్యతలెరిగినవాడు. స్వప్న అతనికి మేనమామ కూతురే. స్వప్న పుట్టినప్పటి నుంచీ "హరి పెళ్ళాం" అనే ముద్ర వేసేశారు పెద్దవాళ్ళు

వయస్సుతోపాటు శరీరం, శరీరంతోపాటు కోర్కెలూ అభివృద్ధి అవుతుంటే కావ 'హరి నే' తన భర్తగా చేయమని దేవుడికి పదేపదే మ్రొక్కుకునేది, రుక్మిణీ కళ్యాణ ఘట్టంలోని

ప్రాణేశ! నీ మంజుభాషలు వినలేని
కర్ణ, రంధ్రంబుల కలిమియేల?

అనే పద్యం పదే పదే చదువుతుండేది. ఎలాగైతేనేమి హరిని భర్తగా పొందగలిగిన తన అదృష్టానికి మురిసిపోయింది. తన తండ్రి అంతగా కట్నాలిచ్చుకోలేదని, అత్తకు డబ్బు ఆశ చాలా వుందని ఆమెకు ముందుగా తెలుసు, అందుకే భగవంతుణ్ణి అంతగా వేడుకునేది.

హరికి కూడా స్వప్న సుందరంటే చాలా ఇష్టం ఆ విధంగా వాళ్ళ పెళ్ళి జరిగింది. అందుకే ఒకరికొకరు తోడూనీడగా వుండటమే మంచిదని. వేడి నీళ్ళకు చన్నీళ్ళు తోడైనట్లు తనకున్న కొద్దిపాటి చదువుతో తను కూడా ఓ చిన్న ఉద్యోగం చేస్తోంది. వాళ్ళిద్దరూ అతి పొదుపుగా వుంటూ మిగిలిన డబ్బంతా హరి తల్లి దండ్రులకు పంపిస్తుంటారు.

"పంపించటం నాకూ సమ్మతమేగానీ అంతా అట్లా పంపిస్తే మనకేం మిగులుతుంది! మనం ఎప్పుడు ఇండియా వెళ్ళగలంమూ?" అంటుంది స్వప్న.

ఎంత సేవింగ్సుంటే అంతా పంపాల్సిందే! అంటాడు హరి. అతను పట్టువదలని విక్రమార్కుడి వంటివాడు ఏడాదిగా స్వప్నకు ఇండియా వెళ్ళాలనీ, అమ్మా నాన్నలను చూడాలనీ తహ తహగా వుంది కానీ ఆర్థిక ఇబ్బందులు గజరాజును పట్టుకున్న మొసలిగా పీడిస్తున్నాయి.

"నీరాట వనాటములకు
పోరాటంబెట్లు కలిగె
పురుషోత్తముచే
ఆరాటమెట్లు మాపెను" అన్నట్లు ఆ పురుషోత్తముడు తన ఈ ఆరాటాన్ని ఎప్పుడు మాపుతాడా? అని ఆలోచిస్తోంది.

"లావొక్కింతయులేదు
"ఎవ్వనిచే జనించు"
"కలడందురు దీనులయెడ" అనుకుంటూ గజేంద్ర మోక్షంలో పద్యాలన్నీ గుర్తుతెచ్చుకుంటోంది.

ఆ రోజు ఆమె మనస్సు మార్పుని కోరింది. అందుకే వర్క్‌కి వెళ్ళలేదు.

ఇండియాలో వున్నప్పుడు తొలకరి జల్లులు ఒళ్ళు పులకరించేవి.

కుండపోతగా వానపడుతున్న రోజు వేడి వేడి ఉల్లిపాయ పకోడీలు తింటూ ఉల్లాసంగా కబుర్లు చెప్పుకుంటుంటే

ఏవో మధురలోకాలను సందర్శించి వచ్చేది. ఆ అనుభూతి వర్ణనాతీతం.

పెళ్ళైనతర్వాత ఈ చీకటి మబ్బుల దేశానికి రావటంతో సరదాలన్నీ అడుగంటి పోయాయి. ఎప్పుడూ చెదర వాన ఏదైనా, అతి అయితే మొహం మొత్తుతుంది. మనమలంతా, ఆత్మీయతకూ మొహం వాచినట్లే ఎండకూ కూడా మొహం వాచి పోవాలిక్కడ అది అలా వుంచి-పెన్నీ పెన్నీ కూడబెట్టటం.

డబ్బు పొదుపు చేయడంతోనే తన జీవితం సమాప్తమవుతుందేమో! పోనీ ఎంత కష్టమైనా భరించగలదు తను. కనీసం ఒక్క మంచిమాటకి తను నోచుకోలేదా!

అత్తగారు రాములక్ష్మమ్మ దగ్గర నుంచి నిన్ననే వచ్చిన ఉత్తరం పదే పదే ఆమె బుర్రను తినేస్తోంది. ఆ ఉత్తరంలోని మొదటి పంక్తి ఆమెకు మరీ కొత్తావకాయకారం కళ్ళలో పడినట్లు మండసాగింది.

"ఇంగ్లండు నుంచి పంపిన డబ్బు అందింది".

ఎవరు పంపిందారో ఆమెకు తెలియకనా! ఆ మాత్రం వ్రాయలేదా! 'స్వప్న' అనే వ్యక్తి కోడలని, కొడుకుతో పాటే సంసారయాత్ర సాగిస్తోందని

స్వప్నంలో కూడా ఆమెకు స్ఫురించదేమో! ఇట్లాంటి వాళ్ళకోసం తను పొదుపుగా వుండాలి! అహర్నిశలూ అవస్థపడాలి! తనని గుర్తించని వాళ్ళందరి కోసం, వాళ్ళ సుఖంకోసం తను త్యాగం చేయాలి.

ఖరీదైన బట్టలు కూడా కొనుక్కోకూడదు.

ఈ విషయంలో తన బాధ తను పడవలసిందే కానీ హరినారాయణ ఏ మాత్రం అర్థం చేసుకోడు సానుభూతి అంతకంటే కనబరచడు.

రోజు రోజుకీ పాతాళంలోకి కృంగిపోతున్నట్లు బాధ పడసాగింది.

"ఎట్లాగైనా త్వరలో ఇండియా వెళ్ళిరావాలి" ఇదే ఆమె ధ్యేయం.

* * *

కాలచక్రంలో మరో మూడేళ్ళు గిర్రునతిరిగిపోయాయి. స్వప్న, హరినారాయణులు ఇండియా ప్రయాణానికి కావలసిన ఏర్పాట్లూ, ఇంట్లో అందరికీ ఇవ్వవలసిన కానుకలు పేరు పేరునా సిద్ధం చేసుకున్నారు.

ఆ శుభదినం రానే వచ్చింది.

హీథ్రో ఎయిర్ పోర్ట్‌లో బయలు దేరినప్పటి నుంచీ ఆనందంతో తలమునకలైంది స్వప్న.

"జననీ జన్మ భూమిశ్చ

స్వర్గాదపి గరీయసీ" అనుకున్నాడు హరినారాయణ బొంబే ఎయిర్ పోర్ట్‌లో దిగగానే కొండంత బలం వచ్చింది స్వప్నకు

తరువాత మదనపల్లి దగ్గరున్న వాళ్ళ పల్లెకు వెళ్ళారు. స్వప్న అత్తగారు రాములక్ష్మమ్మగారూ, మామగారు సుబ్బారావుగారు, కోడలనే జీవి అక్కడ వున్నదనే సత్యాన్ని విస్మరించి, కొడుకుని ఆప్యాయంగా పలకరించి ఆనందంగా కౌగిలించుకుని ప్రేమ

పూర్వకంగా "చిక్కి పోయావ్రా" అంటూ ఒళ్ళంతా తడిమి తడిమి చూశారు.

కొద్దిసేపైన తర్వాత కొడుక్కి పీటవేసి కూర్చో పెట్టింది రామలక్ష్మమ్మ. పెళ్ళి కొడుకుని చేసినట్లు తలకు నూనె అంటి, ఎర్రనీళ్ళతో దృష్టితీసి, ఓపికగా కుంకుడుకాయ నురుగుతో తలరుద్ది, రెండు పెద్దబాగుల వేడినీళ్ళు పోసింది. తరువాత అతనికి ఇష్టమైన కొబ్బరి బొబ్బట్లు, మామిడికాయ పులిహోర, గోంగూర పచ్చడి, పప్పు, బీరకాయ పులుసూ, గుమ్మడికాయ వడియాలువేసి భోజనం పెట్టింది. తల్లి చెల్లెళ్ళూ కొసరి కొసరి వడ్డన చేస్తుంటే మురిసిపోతూ! భోజనం ముగించి నిద్రకుపక్రమించాడు హరినారాయణ.

"అన్నయ్యా! ఉత్సాహంగా వున్నట్లుంది ఇదిగో తమలపాకులు" అంటూ అన్నగారి దగ్గర కొచ్చింది చెల్లెమ్మ.

స్వప్నకు ప్రత్యేకంగా బీరకాయ చెక్కుతో చేయబడిన కూరా, చింతకాయ పచ్చడివేసి అన్నం పెట్టింది రామలక్ష్మమ్మ.

మర్నాడు ప్రొద్దున

"ఏమేవ్! స్వప్నా! ఏటికెళ్ళి బట్టలుతుక్కురా" రామలక్ష్మమ్మ అజ్ఞతోపాటు ఓ బండెడు బట్టల్నీ, చిన్న సోపుముక్కా పడేసింది.

ఏటికి వెళ్ళి స్వప్నకు బట్ట ఉతికి ఉతికి చేతులు ఎర్రగా కందిపోయాయి.

కళ్ళ నీళ్ళాగటంలేదు.

ఎట్లాగో ఆ బట్టలన్నీ మోసుకుని ఇంటికి వచ్చింది.

"మురికి పోలేదు! ఏమిటీ ఉతకం" దీర్ఘం తీసింది రామలక్ష్మమ్మ.

మౌనంగా వుండిపోయింది స్వప్న.

అక్కడున్న పదిహేను రోజులూ స్వప్నకు చాకిరేవు తప్పలేదు. అత్తగారి చీవాట్లూ తప్పలేదు.

అన్నింటికన్నా దౌర్భాగ్యం భర్త ఉదాసీనత

"అసలు రాకుండా వుండేవే బాగుండేది" నిట్టూర్చింది.

ఒకరోజు.

మారిపోయిన ఇత్తడిగిన్నెలు తెల్లగా తోమమంది రామలక్ష్మమ్మ.

"ఇన్ని గిన్నెలు తోమలేనత్తా!" అంది స్వప్న

"మరి నీ బాబు తోముతాడా ?"

"నా బాబెందుకు మధ్యలో పనిమనిషేమైంది ?"

"పని మనిషి లేదూ, చాకలీ లేదు. అసలే డబ్బులు చాలక మేము ఉపవాసాలు చేస్తుంటేనూ !"

"మరి మేము పంపే డబ్బంతా ఏమైపోతోంది !"

"నువ్వా! డబ్బుపంపటమా! ఆహా! అదా ఇంగ్లండు డబ్బు !"

"బాగుందత్తా! ఉత్తరంలో కూడా ఇట్లాగే రాశావ్! ఆ డబ్బు ఇంగ్లండు ఎలిజబెత్ రాణీ పంపిస్తోందా ? లేకపోతే మార్గరేట్ థాచర్ పంపిస్తోందా ?

"అమ్మో ! అమ్మో ! ఎంతనోరే నీకు ఏదో మేనకోడలివి కదా అని దయతల్చి చేసుకున్నందుకు ఇంగ్లండులో పనీ పాటులేకుండా కూర్చోని, నా కొడుకు సంపాదనంతా తింటూ ఇక్కు కొవ్వెక్కిందే నీకు.

"చూడత్తా నీకు బాగా తల్పాక అని నాకు తెల్సు, బావమీద ప్రేమకొద్దీ మా నాన్నను కత్తికిదించిన కట్నం తెచ్చుకోమని పీడించావు. ఇరవై వేలిచ్చుకున్నాం ఈపాటి సంబంధం ఇరవై వేలిస్తే ఎక్కడైనా వస్తుంది.

ఆ, ఆ, ఇచ్చార్లే బోడి ఇరవై వేలు నిన్ను చేసుకోకుండా ఉంటే నా కొడుక్కి రెండు లక్షలొచ్చేవి.

ఇప్పుడైనా ఇస్తామంటున్నారు నా కొడుక్కి...

"ఇరవై వేలు బోడి దాంత అనే మాటలివ్వన్నీ మధ్య తరగతి కుటుంబాలూ, అందులోనూ బ్రాహ్మణ కుటుంబాల్లో లక్షలెవరమ్మా ఇవ్వగలరు! నీవు నీ కూతుళ్ళకి కుమ్మరించావా లక్షలు! నువ్వు నీ పుట్టింటి నుంచి తెచ్చావా ?

ఇప్పటికీ లక్షలివ్వడానికి సిద్ధంగా వున్నారంటున్నావ్! ఒకసారి పెళ్ళైనవాడూ, పుట్టెడు బాధ్యతలున్నవాడు అయిన వరుడికి లక్షలు పోసే వాళ్ళు ఎంత గతిమాలిన వాళ్ళో తెలుస్తూనేవుంది.

బావ చేసుకుంటానంటే ఇప్పుడైనా అట్లాంటి పెళ్ళి జరిపించత్తా !"

మళ్ళా స్వప్నే మాట్లాడింది.

మీలాంటి వాళ్ళకు కావలసింది కొడుకు తండ్రి అంతస్తు ! ఆ అంతస్తున్న వాడు ఓ డాక్టరో యాక్టరో అయితే వాడు మీకు ఏమీ ఇవ్వకపోయినా గొప్పగానే వుండేది. అరవాం ఇచ్చినా ఇలాగే ఇరవై వేలైనా మీకు ఇరవై లక్షలలాగా అనిపించేది. మా నాన్న బడిపంతులని మీ కంత చిన్నచూపు.

మామ కూడా ఒకప్పుడు బడిపంతులనో విషయం మర్చిపోయి, కేవలం మీ కొడుకుతో పోల్చి, మామెవరి మామగార్లు ఎటువంటి స్టేటస్‌లో వున్నారో ఆలోచించి నన్ను హీనాతి హీనంగా చూస్తున్నారు.

మనిషికి కావలసింది చదువుమాత్రమే కాదు ఉన్న సంస్కారం. నా తల్లి దండ్రులు పల్లెటూర్లో పుట్టి పెరిగినా, అక్కడే వుంటున్నా వాళ్ళకున్న సంస్కారం అమూల్యమైనది. వాళ్ళు నా తల్లి దండ్రులు కావడమే నా అదృష్టంగా భావిస్తాను. స్వంత అన్నను నువ్వంత నీచంగా చూడగల్గిన నీ సంకుచిత మనస్తత్వం నీకు గొప్ప కావచ్చును. కానీ అందరికీ కాదు.

నేను ఉద్యోగం చేయకపోతే అంతంత డబ్బు నీ కొడుకెలా పంపగలుగుతాడను కుంటున్నావ్! కుటుంబంకోసం మేమెంత పాటుపడుతున్నామో ఊహించలేరు. నేనూ చూసిందల్లా కొంటూ, దుబారా చేస్తే ఎట్లావుండేదో!

పగలూ రాత్రి ఆ చలిలో పడి రెక్కలు ముక్కలు చేసుకుని మీకు పంపిస్తున్నాం. అంతేగానీ సంపద ఎక్కువైకాదు. ఆ దేశాల్లో ఎంతో అవసరమైన కారు కూడా కొనుక్కోలేదు.

"నువ్వు నీ వాళ్ళకి దోచిపెడుతున్నావ్"

"అట్లా అయితే సంతోషించేదాన్నే"

"ఇంగ్లండునుంచి వచ్చావని తెగ మిడిసిపడుతున్నావ్"

"అవును మరి మీరనన్నంతా ఆకాశానికెత్తుతున్నారుగా! ఏటికి వెళ్ళి బట్టలు చాకిరేవు పెట్టటం అదీను నాతోపాటు ఇంకెవ్వరూ ఏటికి రారేం మీ చిన్నకోడలికి అంతగౌరవం......"

"అది నా ఇష్టం"

"కాబట్టే ఇట్లా జరుగుతోంది"

"అయినా మన పని మనం చేసుకుంటే తప్పా!" సాగదీసింది రామలక్ష్మమ్మ

"తప్పు ఒప్పుల ప్రసక్తి ఎక్కడుంది"

"అసలు నిన్ను చేసుకోవటమే అరిష్టం డబ్బు పోయింది కనిపట్టుకుంది:

డబ్బూ! డబ్బూ !

ఇలా అయితే ఇప్పటికి మేము పంపించింది దాదాపు అయిదు లక్షలైంది అంతేకాక పిల్లలు పుడితే డబ్బు పంపటం కుదరదని కనటం మానేశాం

"ఓయమ్మో! మాటలు నేర్చిన కుక్క".

విసురుగా వెళ్ళిపోయింది రామలక్ష్మమ్మ

"ఏవండీ ఏమిటిది, అత్త ఎట్లా మాట్లాడుతుంది?"

విన్నారా? నేవిక్కడుండలేను

కన్నీళ్ళ పర్యంతమైంది స్వప్న

"నాకు చెప్పకు స్వప్నా! ఓర్పుతో గలిగితే ఓర్చుకో లేకపోతే జుట్లు జుట్లు పట్టుకోండి"

హరినారాయణ జవాబుకు చిరాకేసింది స్వప్నకు.

"నా ఖర్మ" అనుకుంటూ అవతలికెళ్ళింది.

ఆ తరువాత స్వప్న వున్న రెండురోజులూ ఎవరూ ఆమెతో మాట్లాడనేలేదు.

స్వప్న పుట్టింటికెళ్ళింది. హరి కూడా వెళ్ళి నాల్గు రోజులుండి. తిరిగి తమ ఊరు వెళ్ళారు.

* * *

ఆరు వారాల ఇండియా ట్రిప్ స్వప్నలో బాగా మార్పు తీసుకు వచ్చింది.

ఇంక వర్క్‌కి వెళ్ళనని మొండికేసింది.

నయానా భయానా చెప్పిచూశాడు హరి

ఆమె పట్టువిడువలేదు హరి ఇది వరకులా పెద్ద మొత్తం డబ్బు ప్రతినెలా ఇంటికి పంపలేకపోతున్నాడు.

అలాయిలా సంవత్సరన్నర గడిచింది.

హరి యింట్లోకి తెచ్చిన సామాన్లు దుబారాచేయడం చూసినవన్నీ అవసరం వున్నా లేకపోయినా కొనడం. పోరుపెట్టి హరిచేత కొనిపించడంలాంటిది చేయసాగింది స్వప్న.

అలా చెయ్యొద్దని హరి చెప్పినదంతా చెవిటివాడి ముందు శంఖానాదమే అయింది.

ఇది యిలా సాగిపోతుండగా స్వప్న గర్భవతి కావటం తొమ్మిది నెలలు నిండీ నిండకముందే కవలలు పుట్టడం, ఖర్చులు పెరగటం, డబ్బుచాలక హరి యిక్కడా అక్కడా అప్పులు చేయటం సంభవించింది.

హరి డబ్బు పంపటంలేదని సాధిస్తూ, నిష్ఠూరాలాడ్తూ ఉత్తరం వ్రాసింది రామలక్ష్మమ్మ.

ఇండియా వెళ్ళినప్పుడు తన కుటుంబం ఎలాచిన్న ఇంట్లో వుంటున్నారో! ఎంత హీనమైన బ్రతుకులు బ్రతుకుతున్నారో! కళ్ళారా చూసిన తనకు జాలి కలగటంలేదా? అంత దీనంగా పలికిన అమ్మ పలుకులు జ్ఞప్తికి రావడంలేదా! ఎందుకు తనిలా అయిపోయాడు?

తనను తాను ప్రశ్నించుకున్నాడు హరి.

"హరీ! నువ్వు పంపే డబ్బుతో ఎలాగో గడుపుకుంటున్నాం బాబూ!

ధరలా మండిపోతున్నాయ్ ఎండల్లాగా" అన్న తల్లి దైన్యమైన ముఖం తన కళ్ళకు కట్టినట్లుంది.

యిప్పుడింకా ఎంతటి బీదరికాన్ని అనుభవిస్తున్నారో హరి గుండె భారమైంది. అప్రయత్నంగా కళ్ళు చెమర్చాయి. అదృశ్యం చూసిన స్వప్న అతనేం ఊహించుకుని అలా బాధ పడుతున్నాడో గ్రహించింది.

అతని అవివేకానికి నవ్వుకుంది.

ఆ ఉత్తరం చింపి అవతల పారేసింది. హరినారాయణ పంపే డబ్బుతో అతని కుటుంబమంతా సుఖంగా వుంది. అతని తల్లి దండ్రులకు వయస్సులో తీరని ముద్దు ముచ్చటలన్నీ తీరుతున్నాయి. ఉద్యోగం లేని తమ్ముడి కాపురం ఒడిదుడుకులు లేకుండా సాగిపోతోంది. పెళ్ళైన చెల్లెలు చీరసారెలకు కొదువలేదు. పెళ్ళి కావలసిన చెల్లెళ్ళు.

మిల మిల మెరిసే రవ్వల దిద్దులూ

తళ తళలాడే రాళ్ళ నెక్లెసులూ పనిమనిషి, బట్టలు ఉతకడానికో చాకలి, ఇస్త్రీ చేయడానికి మరో చాకలి!

ప్రతి పండుగకీ ఇంటిల్లి పాదికీ ఖరీదైన కొత్త బట్టలూ, ఈ విషయాలన్నీ కొంత వరకూ పసి గట్టేసింది స్వప్న వాళ్ళ ఊరు పల్లెటూరి కావటం వల్ల ఈ నోటా ఆనోటా విన్నది కూడాను.

కొడుకు దగ్గర బాగా నటించారు వాళ్ళు.

తల్లి ప్రేమ అనే ముసుగు తొలగించుకోలేక ఆ మాయలో పడి ఆలోచనా రహితుడై పోయాడు హరి నారాయణ.

అతని అమాయకత్వానికి జాలేసింది స్వప్నకు.

హరికి చేతిలో డబ్బులుండటంలేదు. స్వప్న కోరకదాని కొయ్య అయి కూర్చుంది.

ఏం వ్రాయాలో తోచక తల్లికి జవాబు వ్రాయడం మానుకున్నాడు.

* * *

ఉదయం తొమ్మిది గంటల సమయం.

పిల్లలిద్దరూ ఏడుస్తున్నా పట్టించుకోకుండా ఉత్తరం వ్రాయడానికి ఉపక్రమించింది స్వప్న.

"పూజ్యులైన అమ్మా నాన్నలకు

హరి నమస్కరించి వ్రాయునది. ఇక్కడ అందరమూ క్షేమం. అక్కడ మీరందరూ క్షేమమని తలుస్తాను.

మీ ఉత్తరం అంది చాలా రోజులైంది. ఆ ఉత్తరమే కాక తరువాత ఉత్తరాలు కూడా అందాయి. జవాబు వ్రాయనందుకు క్షమించండి

అసలు ఏం వ్రాయాలో ఎలా వ్రాయాలో తోచక వ్రాయలేదు. ఇప్పుడే నిజాన్ని భరించగలిగే శక్తి మీకివ్వమని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

మీరందరూ అనుభవిస్తున్న పేదరికాన్ని కళ్ళారా చూసిన నేను ఇట్లా వ్రాయటం సమంజసం కాకపోయినా,

విధి (యిక్కడ డబ్బు) చేతిలో మనందరము కీలు బొమ్మలం. ఇక్కడ నా ఉద్యోగం కూడా రేపో! మాపో! ఊడేలా వుంది. ఇంతకాలం నా కుటుంబం గురించి అశ్రద్ధచేసి, మన కుటుంబం సుఖంగా వుండాలనే సంకల్పంతో బరువు బాధ్యతలు నెత్తిన వేసుకుని ఉదాను.

యిప్పుడిక్కడ నా బాధ్యత పదింతలైంది.

నా పిల్లలూ పెరుగుతారు. తండ్రిగా నా కర్తవ్యాన్ని నేను నెరవేర్చాలిగా!

కొడుకుగా ఆ బరువు యింక మోయలేను మీకు ఇంక ముందు డబ్బు పంపటం సాధ్యపడదు. ఎప్పుడైనా మాకు బాగా మిగిలితే సరే! పరకో నేనే స్వయంగా పంపిస్తాను.

క్షంతవ్యుడిని

వ్రాత కూడా యించుమించుగా హరి రాసినట్లే వుందని సంతోషించింది.

ఇట్లు

మీ కుమారుడు

హరి"

ఉత్తరం పూర్తిచేసి, చకచకా అడ్రసు రాసి, హడావుడిగా కోటూ బూట్లూ వేసుకుని, బయటకు వెళ్ళి ఉత్తరం పోస్టుచేసి వచ్చింది.

---

చేదు మాత్ర — (ముగింపు)

ఆయన తీరిగ్గా భోంచేసి. (లేక భోంచేసి తీరిగ్గా) వరండాలో నవారు మంచంమీద చిద్విలాసంగా పడుకుని అనవసరంగా విసని కర్రతో విసురుకుంటూ ఈయన చెప్పిందంతా విని చిన్మయంగా నవ్వి "నాయనా! నా దగ్గరికిప్పుడా వచ్చావు? నే నిప్పుడేమీ కాను. పొట్టి వెంకట్రామయ్యను మాత్రమే. మొన్ననే రికార్డులన్నీ అప్పగించేసి రశీదు పుచ్చుకున్నాను. బంధాలన్నీ తెంపేసుకుని తెరిపినపడ్డాను. ఇహ అయిదూ, పది కోసం పరుగెత్తడాలూ అనవసరపు తాపత్రయాలూ లేవు. ఉన్నదేదో తృప్తిగా హాయిగా తినడం కృష్ణారామా అనుకుంటూ తొంగోడం" అంతే. అందువల్ల నా దగ్గిరికి రావడం వేస్టు....ఎవడి దగ్గరికి పోవడమైనా వేస్ట్....మూడేసి వూళ్ళకు వాడెవడో ఒక అధికారి ఎప్పుడో వస్తాట్ట....వచ్చేదాకా ఆగి వాడు వింటే...వాడి కర్మమైతే ... వాడితో మొర పెట్టుకో. ఇక వెళ్ళు....ఏళ్ళ తరబడి అలిసి పోయాను తిరిగి తిరిగి .... హాయిగా నిద్ర వొస్తున్నది. నువ్విక వెళ్ళరా.... అన్నట్టు మళ్ళీరాకు....వెళ్ళు" అన్నాడు.

వామనరావు తండ్రి ఉరుకులు పరుగుల మీద వచ్చి కొడుక్కి విషయాలు చెప్పి. "ఇంకెంత లోపలికి పోయిందో! ఇక గట్టు వదలకుండా అక్కడే మంచం వేసుకుని పడుకుంటాను!" అంటూ ఆదరా బాదరాగా వెళ్ళిపోయాడు. అదీ కథ! కిందటి డిసెంబరు నెలనుంచీ ఇప్పటి వరకూ ఈ వామనరావు అబ్బో నేల మీద నడిచాడా! ఇప్పుడు మౌనంగా నేల చూపులు చూస్తూ కూర్చున్నాడు. అతన్ని చూస్తే జాలి వేసింది కాని ఏం చెయ్యగలం!

కరివేపాకు మొక్కమీద ఎంగిలిచెయ్యి కడుక్కునే పతు మనిషి పరిపాలనలో ఇలాంటి కథలెన్నెన్నో!




కూ కూ అంటూ రెక్కలు రెపరెపలాడిస్తూ వేకువకు స్వాగతం పలికే పక్షుల కలరవాలు, 'ఉంగా' అంటూ తల్లి చనుబాల కోసం లేత నోరును చప్పరిస్తూ ఆరాటపడే పసిపిల్లల కదలికలు, 'కొక్కొరోకో' అంటూ చీకటి బద్ధకాన్ని వదిలించాలని తొందరపడే కోడి కూతలు కాకుండా గడియారం ఆలపించే ఆరున్నొక్క రాగానికి ఉలిక్కిపడి కళ్ళు తెరిచారు శాస్త్రిగారు! ట్యూషన్ పిల్లలు వస్తారని కాబోలు హాల్లో లైటు వేసాడు కొడుకు రాఘవ!! కాల కృత్యాలు తీర్చుకోటానికి కాసిన్ని అడుగులు వేయకుండానే కళ్ళు తెరవగానే దర్శనమిచ్చింది ఎటాచ్‌డ్ బాత్‌రూం!

జీవిత సహచరిని పంచ భూతాలకు అప్పగించి, పది మందికి పాలపాయసంలా పంచి పెట్టిన పంచామృతం లాంటి వేద పాఠాల్ని మనస్సులో పదిలపరచుకుని ఒక్కగానొక్క కొడుకు రాఘవ అండన చేరారు శాస్త్రిగారు. స్వంత గ్రామం నుండి వచ్చిన కొత్తలో ఇంటికి ఈశాన్య మూల వున్న చెత్తా చెదారాన్ని తీయించి బావి తవ్వించారు కొడుకు విసుక్కుంటున్నా, కసురుకుంటున్నా కష్టపెట్టుకోక! "మహల్ లాంటి ఇల్లు కట్టుకున్నావు! ఈశాన్య మూల బావి వుండడం వాస్తు ప్రకారం మంచిదిరా!'' అని అనునయిస్తూ!! తొలి సంధ్యలో పరవశిస్తూ, ఆ బావి దగ్గర స్నానం చేయాలని మనస్సు ఆరాట పడుతున్నా "పొద్దున్నే ఎందుకు నాన్నా! చీకట్లో జారి పడితే బాధ పడేది ఎవరు? ముసలితనంలో ఈ సరదాలేమిటి?'' అన్న రాఘవ మాటలకి కష్ట పెట్టుకుని ఎటాచ్‌డ్ బాత్‌రూంలోనే స్నానం చేయడం అలవాటు చేసుకున్నారు. ఆనాటి నుండే తండ్రి పెత్తనానికి తాంబూలమిచ్చాడు రాఘవ.

స్నానం అయాక, సంధ్య వార్చుకుని, దేవునికి పటిక బెల్లం నైవేద్యం పెట్టి, హారతి ఇచ్చి, మంగళశాసనం చదివి, మంగళసూత్రాల ధ్వని కోసం రవ్వంత సేపు ఎదురు చూసి తన పరధ్యానానికి చింతించారు. వాస్తవాన్ని గుర్తించడానికి ఇష్టపడని మనస్సు మళ్ళీ మట్టెల చప్పుడు కోసం, గాజుల గలగల కోసం ఎదురు చూసింది. వాస్తవాన్ని గుర్తించిన వివేకం మనస్సును తట్టింది. "ఎంత పని చేశావు గాయత్రీ! అనుక్షణం నాకు తోడుగా వుండాల్సిన నీవు నీ జ్ఞాపకాలతో బ్రతకమని వెళ్ళిపోయావా?'' అంటూ రోదించిందా ఒంటరి హృదయం.

ఇంతలో బయట నుంచి స్కూటర్ స్టార్టు చేసిన చప్పుడు, "అయిందా కిరణ్?'' అంటూ మనవడిని కేకవేస్తున్న రాఘవ గొంతు విన్పించింది. కిరణ్‌కి చేయి వూపటానికి గబ గబ బయట వరండాలోకి వచ్చారు శాస్త్రి గారు.

"వస్తున్నా డాడీ!'' షూ వేసుకుంటూ సమాధానం ఇచ్చాడు ఆ చిన్నారి.

"డ్రెస్ వేసుకుని, షూ వేసుకుని, రెడీ అయి టిఫిన్ తినమని నీ కెన్నిసార్లు చెప్పాలి?'' కసురుకుంటున్న కోడలి గొంతు లోపల్నుంచి విన్పించింది.

"షూవేసుకుని తినాలంటే అనీజీగా ఫీలవుతాను మమ్మీ!'' అని గునుస్తూ పరుగుతీశాడు రవికిరణ్. స్కూటరెక్కి వెళ్ళిపోతూ, తాతగారి కోసం వెనక్కి తిరిగి, కనిపించగానే చేయి వూపాడు! ఆ చిన్ని చర్యకే పులకించిపోయింది ఆ తాత గారి హృదయం.

ఆ ఇంటిలో ఆయన మెచ్చిన, ఆయనకు నచ్చిన చిన్నారి నేస్తం ఆ చిరంజీవి!

"ఈ పూట వంటలోకి ఏం చేయమంటారు?'' వినయంగా అడిగింది కోడలు.

"ఆవపెట్టిన పనసపొట్టు కూర, ముద్దపప్పు, కూరముక్కలన్నీ కలిపి వండిన పప్పు పులుసు, వడియాలు...'' ఏం కావాలని చెప్పాలి? చెప్పినా —అవి ఈ వయసులో ఒంటికి మంచివి కావని హితబోధ చేస్తుంది. ఏదో అడగాలి కాబట్టి అడుగుతున్నాను అన్నట్టు అడిగిన ప్రశ్నకు "నీ ఇష్టం అమ్మా!'' అని సమాధానం చెప్పి లోపలికి తప్పుకున్నారు శాస్త్రిగారు.

స్వంత వూరునుండి వచ్చిన కొత్తలో బొత్తిగా కాలక్షేపం అవక, వూరికే కూర్చోలేక, అలవాటుపడ్డ ప్రాణాన్ని అదుపులో పెట్టలేక, కోడల్ని అడిగాడు - "నువ్వన్నా చెప్పమ్మా! వాడు నా మాట వినడం లేదు! నాకు ఇక్కడ బొత్తిగా కొత్తగా వుంది! మన వూరికి వెళ్ళిపోతాను! పుట్టి పెరిగిన వూరు! వేదాన్ని వల్లె వేయటానికి అలవాటు పడ్డ నోరు! అత్యంత ఆత్మీయమైన పరిసరాలు! అక్కడే వుండి రోజులు వెళ్ళదీస్తాను!''

"వద్దండీ మామయ్యగారూ! ఆయన వప్పుకున్నా నేనొప్పుకోను! కొడుకు, కోడలు వుండి కూడా ఈ వయసులో మిమ్మల్ని ఒంటరిగా వదిలేసామని లోకం ఆడిపోసుకుంటుంది!'' - రవ్వంత పెడసరంగానే జవాబిచ్చిందా ఇల్లాలు.

మరి మాట్లాడలేదు శాస్త్రిగారు. "తన వయసు చేతకానిదే కావచ్చు! తను చేతకానివాడు కాదుగా!'' అనుకున్నారు మనస్సులో. ఒంటరిగా వున్నపుడు గీత చదువుకోవటం, తీరకగా వున్నపుడు మనవడితో ఆడుకోవడం నిత్య కృత్యాలై పోయాయి.

సహధర్మచారిణి కాలం చేసినప్పటి నుండి, శాస్త్రి గారి జీవిత విధానమే మారిపోయింది. స్వేచ్ఛగా కొండ కోనల్లో విహరిస్తూ, కొండ వాగుల్లో జలకాలాడుతూ, జీవించే పక్షిని పంజరంలో బంధించినట్లయింది. కొడుకు, కోడలు పెట్టే ఆంక్షలు శరీరానికి, మనస్సుకీ శరాల్లా తాకుతున్నాయ్.

అసలు తొలి చూలు కొడుకు పుట్టాడని వినగానే వాగులా పొంగిందా పితృ హృదయం. తన ఇల్లాలు మళ్ళీ ఒడి నింపుకోలేదని తెలిసినపుడు విల విల్లాడి పోయిందా భర్త హృదయం. తన చిన్నారికి సాక్షాత్తూ భగవంతుడైన రాముడు పేరు పెట్టాలని ఆ ఇల్లాలు కోరింది. తల్లి మాటను మన్నించాడు. తండ్రి ఆజ్ఞను పాలించాడు! అరణ్యంలో తన సహచరితో విహరించాడు! భార్యతో కులుకుతూ, పరాయి ఆడదాని కోసం ఆరాటపడే ఇప్పటి యువకుల్లా కాక, శారీరకంగా దూరంగా వున్నా, మనస్సులో భార్యనే ఆరాధిస్తూ మాటకు, ధర్మానికి, న్యాయానికి కట్టుబడ్డ రాముడంతటివాడు కావాలి నా తండ్రి!'' అని ఆ తల్లి మురిసినపుడు 'రాఘవ' అని పేరు పెట్టారు శాస్త్రిగారు.

రాఘవ జీవిత విధానమే వేరు! అతని ఆలోచనలే వేరు! డబ్బు సంపాదించటానికి ట్యూషన్లు చెప్పడం సాధనంగా ఎన్నుకున్న రాఘవని మందలించారు శాస్త్రిగారు—

"పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించావు! బాధ్యతాయుతమైన గవర్నమెంటు సర్వీసులో వున్నావు!'' అంటూ!

"మీరు చెప్పే మాట ఈనాటిది కాదు! ఏనాటిదో అది! మహారాజు సైతం గురువు ముందుచేతులుకట్టుకుని నిలబడ్డ రోజులు కావు! గురువు కన్పించగానే ఆగి. "నమస్కారం మేష్టారూ!'' అని గౌరవించే మీ రోజులు కావు! మేము జీవితాలను సరిదిద్దే మహనీయులం కాము! ప్రజలలో ఒక వర్గం వారిమి మాత్రమే! విద్యార్థుల చేతిలో ఆటబొమ్మలం. వాళ్ళు చెప్పినట్టు వినాల్సిన కీలు బొమ్మలం! అసలు చదువు అంటే ఏవిటి? సిద్ధాంతపరమైన విజ్ఞానం! అది ఈనాటి యువతకు అక్కరలేదు! వాళ్ళకు కావల్సింది డిగ్రీ! ఆ డిగ్రీ ద్వారా సాధించే ఉద్యోగం. మా వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తే, ఎన్నో కోల్పోవలసి వస్తుంది! ఈ ట్యూషన్లే మాకు ఆసరాలు! మాకు డబ్బులిచ్చి ట్యూషన్‌కి వస్తూ, మాకు విధేయుడై వుంటాడు స్టూడెంట్! ఆ విలువ మాకు కాదు. మాకిచ్చే డబ్బుకి! మీ రోజుల్లో తిండి బట్ట కనీసవసరాలు! ఈ రోజుల్లో టి.వి., ఫ్రిజ్, స్కూటర్ ఇవన్నీ కనీసవసరాలే!! తిండి మానేయమన్నా మానగలరు కానీ, టి.వి. చూడకుండా, స్కూటర్ లేకుండా, వారపత్రికలు చదవకుండా వుండడం పేదరికం అనుకుంటారు! ఈ సమాజంలో బ్రతకాలంటే, మన వ్యవస్థలో తల ఎత్తుకు తిరగాలంటే డబ్బు కావాలి! ఆ డబ్బు ఎలా వస్తోంది అని కాదు!'' ఎంతగా తనను తాను సమర్థించుకుంటూ మాట్లాడినా రాఘవ ప్రవర్తనలో ఏదో అపశృతి శాస్త్రిగారిని కదిలించేది.

కన్నతల్లిలాగా అందరు విద్యార్థులనీ ఒకేలా చూడని అతని ప్రవర్తన వింతగా వుండేది. అందరి దగ్గరా డబ్బులు సమానంగా వసూలు చేస్తున్నప్పుడు తెలివైన విద్యార్థిని ప్రోత్సహించి, తెలివి అంతగా లేని విద్యార్థిని తక్కువ చేయడం వేధించేది. ఒకసారి చెప్పిన సమయానికి డబ్బు

కొంతమంది తెలుగువాళ్ళు యీమధ్య యిండియాలో ధరలగురించి మాట్లాడుతున్నారంటే, కొన్ని ధరలను ప్రకటిస్తే బాగుంటుందేమోననిపించింది.

—— శి. ర. ——)

మంగళవారం 8 మే 1990

# సమాచార కాలమ్

## ఖైరతాబాద్ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు

లక్డీకాపూల్, మే 7 (న్యూస్‌టుడే):

| | |
|---|---|
| బియ్యం | కిలోధర |
| సోనామసూరి (కొత్తవి) | 4-80 |
| సోనామసూరి (పాతవి) | 6-00 |
| హంస (కొత్తవి) | 3-60 |
| హంస (పాతవి) | 4-00 |
| స్వర్ణమసూరి | 4-00 |
| సురేఖ | 3-80 |
| నూకలు | 2-60 |
| ఇతర సరకులు | |
| కందిపప్పు | |
| పెద్దవి | 12-00 |
| చిన్నవి | 11-00 |
| పెసరపప్పు | 11-00 |
| మినపపప్పు | 11-00 |
| శనగపప్పు | 10-00 |
| మసూరిపప్పు ఎరుపు | 10-00 |
| శనగపిండి | 11-50 |
| గోధుమపిండి | 4-50 |
| జొన్నలు (బేలురకం) | 3-50 |
| గోధుమలు (బన్సీరకం) | 4-00 |
| గోధుమలు (షర్బతీరకం) | 4-50 |
| మైదాపిండి | 4-50 |
| చింతపండు | 9-50 |
| ఉల్లిగడ్డలు | 1-50 |
| అల్లం | 16-00 |
| వెల్లిగడ్డలు | 10-00 |
| బొంబాయిరవ్వ | 4-50 |
| ఇడ్లీరవ్వ | 4-80 |
| చక్కెర | 7-50 |
| బెల్లం | |
| ఒకటవరకం | 7-00 |
| రెండువరకం | 5-50 |
| మిరపకాయలు | |
| లావురకం (వచ్చడమిర్చి) | 24-00 |
| సన్నరకం | 14-00 |
| ధనియాలు | 15-00 |
| మెంతులు | 16-00 |
| ఆవాలు | 10-00 |
| జీలకర్ర | 38-00 |
| వసువు | 14-00 |
| కారంపొడి | 16-00 |
| నూనెలు | |
| వేరుశనగనూనె | 26-00 |
| కొబ్బరినూనె | 36-00 |
| కుసుమనూనె | 27-00 |
| నువ్వులనూనె | 34-00 |
| కాటన్ | 25-00 |
| డాల్డా | 31-00 |
| రిఫైండ్‌నూనె | 30-00 |
| ఆముదపునూనె | 20-00 |
| వనస్పతి | 32-00 |
| కూరగాయలు | |
| టమాటో | 3-00 |
| ఆలుగడ్డలు | 4-00 |
| బీరకాయలు | 4-00 |
| బెండకాయలు | 5-00 |
| వంకాయలు | 4-00 |
| దోసకాయలు (కీరా) | 4-00 |
| దోసకాయలు (బుడమ) | 3-00 |
| చిక్కుడుకాయలు చిన్నవి | 5-00 |
| దొండకాయలు | 3-00 |
| చేమగడ్డలు | 5-00 |
| కాకరకాయలు | 5-00 |
| బీట్‌రూట్ | 3-50 |
| క్యారెట్ | 4-00 |
| మామిడికాయలు | 5-00 |
| పచ్చిమిర్చి | 8-00 |
| బీన్స్‌కాయలు | 12-00 |
| సొరకాయ ఒకటి | 2-00 |
| క్యాలీఫ్లవర్ ఒకటి | 2-50 |
| నిమ్మకాయలు డజను | 5-00 |
| ములగకాయలు రెండు | 1-00 |
| ఆకుకూరలు | రూపాయికి కట్టలు |
| కొత్తిమీర | 4 |
| కరివేపాకు | 5 |
| పాలకూర | 12 |
| చుక్కకూర | 12 |
| గోంగూర ఎరుపు | 15 |
| తెలుపు | 12 |
| తోటకూర | 12 |
| కొయతోటకూర | 12 |
| సోయకూర | 12 |
| పుదీనా | 5 |
| పండ్లు | ధర |
| మామిడిపళ్ళు కిలో | 4-00 |
| అరటి పళ్ళు డజను | |
| ఒకటవరకం | 3-50 |
| రెండవరకం | 2-00 |
| పచ్చి అరటి | 7-50 |
| మాంసం | |
| మటన్ కిలో | 40-00 |
| చికెన్ కిలో | 28-00 |
| గుడ్లు డజను | 5-75 |

న్యూస్‌టుడే, లక్డీకాపూల్

(28వ పేజీ తరువాయి).

తేలేదని ఒక విద్యార్థిని బయటకు పంపితే సహించలేక కలుగజేసుకున్నారు.

"నాకు నీతులు చెప్పద్దు నాన్న గారూ! నేను ట్యూషన్లు చెప్పేదే డబ్బు కోసం! ఆ డబ్బు లివ్వలేని విద్యార్థి ట్యూషన్‌కి రానవసరం లేదు!" ఖచ్చితంగా అన్నాడు రాఘవ.

"చూసావా గాయత్రీ! నీతిగా, నిజాయతీగా బ్రతకాలని నీ కొడుక్కి రాముడు పేరు పెట్టమన్నావు! కనీసం మానవత్వమున్న మనిషిగా కూడా బ్రతకడం లేదు నీ కొడుకు! ఎందుకోసం సంపాదిస్తున్నాడో తెలియదు. యంత్రాల సహాయంతో సుఖాల్ని వెదుక్కుంటూ, తనూ ఒక యంత్రంగా మారిపోయాడు! ఏ లక్ష్యానికీ కట్టుబడక బ్రతుకుతున్నాడు! తోడుగా సాగే నీడను కూడా వాడుకునేంత స్వార్థపరుడయ్యాడు! కాని, వాడి అణువణువులో అసంతృప్తి నాకు కన్పిస్తోంది. అది ఏదో రూపంలో ప్రతి రోజూ బయటపడుతూనే వుంది! ఎవరో ఒకరిని ఎత్తిపొడవడం ద్వారా, నిందించడం ద్వారా తన అసంతృప్తిని బయటపెడ్తూనే వున్నాడు" అంటూ కనిపించని భార్యతో తన బాధను కలబోసుకున్నారు శాస్త్రిగారు.

ఆదివారం ఎప్పటిలాగే తెల్లవారింది. లేచినప్పటి నుండి శాస్త్రి గారి మదిలో ఏదో కలవరం. కొడుకు, కోడలు ఎక్కడకో ప్రయాణం అయారు. వద్దని చెప్పమని హెచ్చరించింది ఆయన పితృహృదయం. వెళ్ళవద్దని వారించారు! ఒప్పుకోలేదు ఇద్దరూ.

"ఒంట్లో బాగాలేకపోతే విశ్రాంతి తీసుకోండి! వచ్చే వయస్సు కాని పోయే వయస్సు కాదు గదా! వయస్సు వస్తుంటే అనారోగ్యం అన్పించటం సహజమే! పెద్ద వయస్సులో ఏదో జరుగుతుందని ఆరాటపడడం మామూలే! వయస్సు మీద పడ్తున్న కొద్దీ ప్రాణాలు పోతాయని భయపడ్తారు!"

ఇద్దరి అభిప్రాయామూ అదే! అందుకే మిన్నకున్నారు శాస్త్రిగారు.

ఎన్నో జాగ్రత్తలు చెప్పి, ఇంటిని అప్పగించి, స్కూటర్ మీద బయల్దేరారా దంపతులు.

అరగంట తర్వాత స్కూటర్ యాక్సిడెంట్, దంపతులిద్దరూ అక్కడికక్కడే మరణించారనే వార్తను మోసుకొచ్చారుకొందరు వ్యక్తులు.

శాస్త్రిగారి గుండెల్లో వేదన గడ్డకట్టింది. మనవడిని అక్కున చేర్చుకుని కన్నీరు కార్చారు!

అనుక్షణం తన వయస్సును గుర్తుకు తెస్తూ, పిన్న వయస్సులోనే అశువులు కోల్పోయిన కొడుకు, కోడలు ఆయన కన్నుల్లో మెదిలారో క్షణం. ●



## మన అమెరికా నవ్వులు - పువ్వులు

3. ఫోనులో సీతా, సుగుణా యిలా మాట్లాడుకుంటున్నారు.

సుగుణ: Hai సీతా, భోజనం అయిందా!!

సీత: అయిందే ....

సుగుణ: (ఆశ్చర్యంగా) అంటే 8 గంటలకల్లా అన్నం తినడం, గిన్నెలు కడగడం అన్నీ అయిపోయిందా???

సీత: అవును. యివాళ మావారు వచ్చారు.

సుగుణ: అదృష్టం అంటే నీదేనే.. (నిట్టూర్పు పెట్టింది)

4. INSURANCE AGENTS:

On a train two different insurance company agents met and they started talking about their company's efficiency and promptness like this:

One: You know my company is very prompt and we pay the full premium to the nominee on the next day of the holder's death...

Other: Oh! our company moves more speedier and much more prompter than yours because, if a policy holder falls from 15th floor, we hand over the check to him immediately at the 13th floor.

... Chalapati Manikonda
FLUSHING, NY.

### అంతరాయం

వెధవ ఎలెక్షన్లే కనక
ఎదురుదెబ్బ
కొట్టకపోతే ...
ఇంకా ఎంతగా
ఎదిగుండేదో
నా ఆత్మగౌరవం!
చక్కగా ఉండే
నాటి నా
హైద్రాబాదు నగరంలో
ఇంకా ఎంత
దుమ్మురేగేదో....
ఇంకా ఎన్ని
దోమలు పాడేవో???
(తెలుగుదేశం
ఓడిందని తెల్సాక)

### అడవి పిలుపు

ఈ తోడేళ్ళని తరిమి
ఈ అడవిలో
సుఖశాంతులు
నెలకొల్పుతానని
ముందుకొచ్చింది
ఓ కోతి....
కొన్నాళ్ళయ్యాక
ఈ కోతుల్ని తరిమి
ఈ అడవిలో
సుఖశాంతుల్ని
నెలకొల్పేందుకు
తమ్ముని కబురెట్టింది
ఆ తోడేళ్ళనే!!!!
(కాంగ్రెస్
గెల్చిందని విన్నాక)

(1989 లో)

సీ యస్సీ మురళి, CLAREMONT, CA.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) కథల పోటీలో రూ.300/- బహుమతి పొందిన కథ

# ఆ... డపిల్ల

— వాలి హిరణ్మయీదేవి

## "ఏంటి మేడమీద అల్లరి — సంజూ పైనే వుందా!"

## అడిగాడు జగన్నాథం.

"అవును బొమ్మల పెళ్ళి చేస్తోంది — ఇప్పుడు భోజనానికి మిమ్మల్ని పిలుస్తుందేమో గూడా" అంది శ్యామల నవ్వుతూ.

"అలాంటి పిచ్చి ఆటల నాడనిస్తావేం? ఇప్పట్నుండీ పెళ్ళి — పేరంటం అంటూ ఏంటా వెధవ్వేషాలు" చిరాకుపడ్డాడు.

"అలాగనకండి చిన్నప్పుడు బొమ్మల పెళ్ళిళ్ళు చేస్తే — తగిన ఈడులోనే పెళ్ళవుతుందట. మా బామ్మ అలాగే చేయించేది కాబట్టే..."

"ఇలా నీతో ఇన్నేళ్ళుగా వేగవలసి వస్తోంది" అన్నాడామె మాటల కడ్డొస్తూ.

"ఓ యబ్బ! అయితే ముసలయ్యాక పెళ్ళి చేసుకోవలసింది మరి" అంటూ మూతి విరిచింది శ్యామల.

ఇంతలో జారిపోతున్న కుచ్చెళ్ళను జారకుండా సతమతమవుతూ బుట్టబొమ్మలా వున్న ఆరేళ్ళ సంధ్య గదిలో అడుగుపెట్టింది.

"నాన్నగారూ — రండి భోంచేద్దురుగానీ" అంది.

"సంజూ! చదూకోకుండా ఈ పిచ్చి ఆటలేంట్రా — అయ్యయ్యో ఈ చీరేంటి — వేషమేంటి —గ్గి కాళ్ళకు అడ్డుపడి పడిపోవూ" అన్నారు మురిపెంగా కూతుర్ని చూస్తు.

"అమ్మా — నాన్నమ్మా ఆడుకోవచ్చన్నారుగా మరి" అంది సంధ్య.

'సరే! ఈ రోజేం ఆడావో ఆడావ్ గానీ ఇక మీదట ఈ ఆట ఆడొద్దు. ఈ ఆటలాడితే గాని పెళ్ళి కాదా ఏం — నా తల్లికెంత మంచి మొగుడ్ని తెస్తానో చూసి లోకులు ముక్కున వేలేసుకోవాలి" అన్నాడు జగన్నాథం.

సంధ్యకి ఆ మాటలేమీ అర్థం కాలేదు."అబ్బ రండి — నాన్నగారూ! ఇంకా బోల్డుపనుంది అక్కడ"అంది ఆరిందాలా.

నవ్వుతూ సంధ్య ననుసరించాడు జగన్నాథం.

* * *

"అలా బొట్టు మీద బొట్టు పెట్టకే సంజూ! ఒక్కో నామం చదువుతూ పెట్టిన చోట బొట్టు పెట్టకుండా పెడితే అలా అలా ఆంజనేయుడి పటం బొట్లతో నిండుతుంది. ఊ చదువు అంజనానందం వరమ్, జానకీ శోకనాశనమ్ — ఊ పెట్టు బొట్టు— కపీశ మక్ష హంతారామ్ — ఇలా పక్కగా అంటేలా పెట్టు" అంటూ శ్యామల సంధ్యతో దగ్గరుండి పూజ జరిపిస్తోంది.

"శ్యామలా! ఏంటి మళ్ళీ దాని ప్రాణం తీస్తున్నావా? అయినా ఇదేం నమ్మకమోయ్! పెళ్ళి కాని



బ్రహ్మచారి హనుమంతుడు. ఆయన పెళ్ళిళ్ళెందుకు జరిపిస్తాడసలు?" అన్నాడు విసుగ్గా జగన్నాథం.

"అసలు మిమ్మల్నీ పూజ గదిలోకెవరు రమ్మన్నారు! మీకు నమ్మకం లేకపోతే పోయింది గాని — మమ్మల్ని మా తంటాలేవో పడనీండి".

"నీ మాటే నీదే కదా! పెళ్ళి తప్ప ఆడపిల్లకు వేరే పరమార్థం లేనట్టు నువ్వు భావించడమే కాదు — సంజూ బుర్రను కూడా పాడుచేస్తున్నావ్" కోపంగా అన్నాడు. కూతురు ఉపవాసాలుంటే ముందాయనకు ముద్ద దిగదు.

"ఊర్కోండి ఇప్పుడు దాన్ని చదివించి కలెక్టర్ చేసినా — పెళ్ళి కానిది — పిల్లలు లేనిది — దాని బతుక్కి సార్థకత లభిస్తుందా! మంచి మొగుడు దొరకడం కన్నా ఆడదాని కింకేం కావాలసలు" అంది కొబ్బరికాయ సంధ్య చేతి కందిస్తూ.

ఆ కొబ్బరి కాయ కొట్టి తల్లి చెప్పినట్టే భక్తిగా నమస్కరించి — తన గదిలోకి వెళ్ళిపోయింది పదహారేళ్ళ సంధ్య.

బాపూ బొమ్మలా — సన్నజాజి పూవులా నాజూగ్గా వున్న సంధ్యని కళ్ళ నిండా చూసు కుంటూ 'నా తల్లికేం ఖర్మే — ఇలా ఉపవాసా లుంటూ పూజలు చేయడానికి. దీన్ని పొందేందుకు వాడెవడో — మంచి పూజ చేసుకుని వుండాలి గాని' అన్నాడు జగన్నాథం.

ఆ మాటలకిముసిముసిగా నవ్వుకొంది శ్యామల. తన బామ్మా ఇలాగే అనేది మరి.

* * *

"అబ్బాయ్ డాక్టర్. అందగాడు — సంపాదనా బాగానే వుంది. ఓ పదివేలు ఎక్కువయినా పర్లేదు. ఈ సంబంధం ఖాయమయ్యేలా చూడండి" అంది శ్యామల. పెళ్ళి కొడుకూ, అతని ఫామిలీ చాలా నచ్చాయామెకి.

"నీ సంగతి సరేలే! సంజూ — నీ మనసులోని మాట చెప్పరా. నీకు నచ్చితే ఖాయం చేస్తాను" అన్నాడు జగన్నాథం సంధ్యతో.

"నాన్నా! ఇప్పుడే ఇంత కట్నం అడిగితే ముందు ముందు ఇంకెన్ని అడుగుతారో! అసలింత కట్నం మన మిచ్చుకోలేం. ఇల్లమ్మితే ఆ తర్వాత మీరెక్కడుంటారు! నా కోసం మీరు హైరానా పడొద్దు" అంది మెల్లగా సంధ్య.

తమ మీద కూతురుకున్న ప్రేమకు కళ్ళు చెమర్చాయి జగన్నాథానికి.

"ఇల్లమ్మితే నేంరా! నీకో 'మంచి ఇల్లు' ఏర్పడు

తుంటే. నేమా, మీ అమ్మా ఏ రెండు గదులున్న ఇల్లు తీసుకున్నా సరిపోతుంది. అంతగా కాకపోతే స్థలం వుందిగా. రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బుతో ఓ చిన్న ఇల్లు కట్టుకొంటాంలే. నీకా అబ్బాయి నచ్చితే చెప్పు. నీ సుఖం కన్నా మాకింకేం కావాలి. ఆ అబ్బాయిని పెళ్ళాడ్డం ఇష్టమేనా చెప్పు'' అన్నాడు.

మెల్లగా తలూపింది సంధ్య.

పెళ్ళున పెళ్ళయింది. మూడ్నెల్లయినా గడవక ముందే సంక్రాంతొచ్చింది ''అమ్మా! పండుగ కట్నంగా వారికి స్కూటర్ కావాలట'' అంది మెల్లగా సంధ్య. కూతురొచ్చిన సంబరమంతా ఆ మాట వినగానే ఎగిరిపోయింది శ్యామలకి.

''మరీ అంత ఖర్చు అంటే నాన్నగారెలా భరిస్తారే— అతనికి కాస్త నచ్చచెప్పకపోయావా'' అంది కాస్త నిష్ఠూరంగా శ్యామల. చెబితే తనవంటి నిండా అయ్యే గాయాలు గుర్తొచ్చి మౌనం వహించింది సంధ్య. లోన్ తీసుకొని ఆ ముచ్చట తీర్చక తప్పలేదు జగన్నాథానికి.

మరో మూడ్నెల్లయినా గడవక ముందే ఉగాదొచ్చింది. ''అమ్మా! ఈసారి టీవీ కావాలంటున్నారే'' అంది సంధ్య అడగడానికి మనసొప్పకున్నా.

''అదేంటే — అంతంత సంపాదించుకొంటున్నాడుగా మీ ఆయన. ఇలాంటివి తన సంపాదనలో కొనుక్కోవాలి గానీ ఇలా అడుక్కోవడం ఏంటే!'' అంది కాస్త కోపంగా. శ్యామలకి అల్లుడి మీద బాగా కోపం వస్తుందీ మధ్య. వచ్చినప్పుడల్లా — ఎప్పుడూ తిండ మొహం ఎరగని వాడిలా 'అది చెయ్యమను — ఇది తెమ్మనమను' అంటూ చేసే పురమాయింపులకు.

''తప్పేదేముంది — ఇక ముందు మనకింకెవరున్నా వున్నారేంటి'' అనుకొంటూ టి.వి. కొనిచ్చాడు జగన్నాథం.

సంధ్య నెలతప్పడం — డెలివరీ కావడం జరిగింది. బారసాల నాడు అయిదు తులాల బంగారం పెట్టమంటూ గొడవ. ''ఇదేంటే — పిల్లాడ్ని మా కోసం కన్నారా — ఏంటే'' అంటూ మొత్తుకొంది శ్యామల.

''ఆ బంగారం ఇచ్చేదాకా మీ కూతుర్ని మీ ఇంటికి పంపిస్తానేమో చూడమంటూ'' లాక్కెళ్ళిపోయాడు సుగుణాకరం. కళ్ళ నీళ్ళు కక్కుకుంటూ భర్తని అనుసరించింది సంధ్య. ఆ వెళ్ళడం వెళ్ళడమే. మళ్ళీ సంధ్యను మాడిన బొగ్గులా మారాక చూశారు జగన్నాథం దంపతులు.

''పిల్లాడికి నీళ్ళు వేడి చేయాలని వెళ్ళింది. నైలెక్స్ చీరేమో అంటుకుపోయినట్టుంది'' అంటూ బుడిబుడి రాగాలు తీస్తున్న అల్లుడి వంక పిచ్చి చూపులు చూస్తూ నిలబడిపోయింది శ్యామల.

సంధ్య శవం మీదపడి హృదయ విదారకంగా ఏడుస్తూ ''చూశావా శ్యామలా! దానిచేత బొమ్మల పెళ్ళిళ్ళు చేయించిందీ — హనుమత్ స్తోత్రాలు చేయించిందీ — ఉపవాసాలు చేయించి నోములు నోయించిందీ ఇందుకేనా? ఆడపిల్ల ఆ...డపిల్లను కొంటూ — అందుకేనేమో — దూరంగా — ఆడకి— ఆ పైకి పోయింది'' అంటూ ఏడుస్తున్న జగన్నాథం వంక ఆడపిల్లల తండ్రులు భయం భయంగా చూడసాగారు.

*

# నా విద్యుచ్ఛలనశక్తి

పి.వి.జి

కలలు నా నావలు
కాలమహాప్రవాహమందు
రోజుకొక నావపై విహరించు
మోజుగా నామనసు

తీరముచేరి భూతలలావణ్యశోభల
మదించి విహరించుమని
ఘోషించి హెచ్చరించె
కాలతరంగసంఘములు

నావకిరువైపుల తాకుచు
ఉయ్యాలలూపుచు
మరుభావనల మదిపొడముచు
కాలతరంగఫేనరజములు
నెయ్యముల తనువంతనింపు

నావపైవాలి విహంగములు
స్వేఛ్ఛాభావపరంపరావేశ
పుష్పసుగంధముల నాఘ్రాణించి
సంతృప్తిపడి నింగికెగురు

కారుమబ్బుల దోబూచులాడు
మెరుపుతీగల విద్యుఛ్ఛక్తి
సాక్షాత్కరించి తోడునిలచె
చుక్కానియై ఒకరోజు

తనమనసు నామనసు
పలుపేటల పెనవేసి
తనమమతల నాభావముల
కలంకారములుగ తొడిగి
ముచ్చటలు మురిపెములు
గుంపులు నింపుచు
నడిపెను నా నావను

నాకితోడు సరితోడు
ఏకాగ్రత తన్మయత
జలపాతాల వాస్తవికతల
నవలీలగదాటి సాగెదనిక
సుడిగుండాల జీవితగండముల
సంభ్రమించి తప్పించుకొనెదను

తీరపు స్థావరములకు
ఈర్ష్యలు నిలువెల్లకప్పె
ఉత్తుంగ తరంగములు
సాంగత్యమును మెచ్చె
సృజనాత్మక స్రవంతులు
పొరలె నాహృదయమున

కాలముపోయెకాలమయె
"నీవలపుల తేనెపసందులు
అధికమై మొహముమొత్తె
నీతలపులవల చిక్కులు
నానడకల కడ్డుతగిలె
నభోమండల విన్యాసములకై
బెంగపడుతిని స్వేఛ్ఛలేక
మన్నించుము నేజారెదనిక"
నావవిడిచి దివినిజేరె
నావిద్యుత్ఛలనశక్తి

స్థావరములు ఈర్ష్యవదలి
హర్షించి చిగురించెను
అనంతమగు ప్రవాహమున
తరంగములు పరుగెత్తెను
విహంగములు గమనించెను
నాలోకపుటహర్నిశలు
స్థావిరమొకపక్కచేరి
కలకాదిదినిజమని
వేదాంతము బోధించెను

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగు వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

- 4 Blocks from Sam & Raj
- 2 Miles from Hindu Temple via Northern Boulevard
- Open 7 days by appointment
- Mail Orders Welcomed

**(718) 779-2947**

న్యూజెర్సీ కథల పోటీలో 150 రూ॥లు బహుమతి పొందిన కథ (1988)




"తీర్థం తీసుకుందురు గానిరండ్రా!" అంటూపిలిచింది సావిత్రమ్మ.

నోము కోసం వచ్చిన పెద్ద కూతురు అరుణ, పిల్లలు; డిగ్రీ చదువుతున్న రెండవ కూతురు కరుణ, ఉద్యోగరీత్యా ఇక్కడ వుంటున్న మరిదిగారిఅమ్మాయి లక్ష్మి, కొత్తకోడలు ఉమ ఒకరి తరువాత ఒకరు వచ్చి తీర్థంతీసుకుని వెదుతున్నారు.

ఆఖరున వచ్చిన ఉమకి చేతిలో తీర్థం పోస్తూ, ఆరాగా చేతివంక చూసి "ఏమ్మా! ఉంగరం తీసి దాచావా?" అన్నారు.

"లేదండీ! అరుణొదినగారికి ఇచ్చాను. తీసుకుంటాను."

గుమ్మందాటి వెళ్ళబోతున్న అరుణ, "అరె, నేను నీకు తిరిగి ఇచ్చేశాగా, మాతి దగ్గర" గాబరాగా అంది.

"ఊహూ! నేను చేతి రుమాళ్ళకి సబ్బు పెడుతున్నాను. అసలే వదులుగా వుంది, జారిపోతుందేమో అని తరువాత తీసుకుంటాను మీ దగ్గరే వుంచండి అన్నాను కదా!" అంది ఉమ బిడియంగా.

"నీకివ్వలేదా!" ఆశ్చర్యపోయింది. గుర్తుచేసుకుంటూ, "నేను మావారికి చూపించి నీ దగ్గరకు తీసుకొచ్చాను. నువ్వు మాతి దగ్గర వున్నావు. అవును, నువ్వు వుంచమన్నావు. మరి నేను ఎవరికిచ్చాను? ఆ ! లక్ష్మి కిచ్చి తరువాత నీ కిమ్మనమన్నాను; అదీ మాతి దగ్గరే వుంది కదా!"

"దాన్ని పిలవండీ! ఇంత అయోమయం మనుషులేమిటే; లక్ష్మీ!" ఆదుర్దాగా పిలిచింది సావిత్రమ్మ.

"నేను ఉమకి ఇమ్మనమని ఇచ్చిన ఉంగరం ఎవరికిచ్చావు?" లోపలికి వస్తున్న లక్ష్మిని అడిగింది అరుణ.

"నా కోసం ఎవరో వచ్చారంటే, బయటకు వెదుతూ కరుణకిచ్చాను" అంది లక్ష్మి.

ఈ మాటల గందరగోళానికి ప్రక్క గదిలోంచి లోపలికి వచ్చిన కరుణ, "నేను మళ్ళీ మీ ఎవరి చేతికో ఇచ్చేశాను" అంది అయోమయంగా.

"ఎవరికిచ్చావే! మతిమరుపుదానా! ఇంత నిర్లక్ష్యమయితే ఎలావే! గుర్తుతెచ్చుకో ఎక్కడ పెట్టావో!" కోపంగా మందలించింది సావిత్రమ్మ.

"ఉండవే, గొడవ. లక్ష్మి అక్క నా చేతికిచ్చింది. నేను అదేమిటో కూడా సరిగ్గా చూడలేదు. యథాలాపంగా తీసుకున్నాను. తర్వాత అది ఎవరికిచ్చానో, ఎక్కడ పెట్టానో గుర్తురావడంలేదు. మీ కెవ్వరికి ఇవ్వలేదా నేను" అందర్నీ చూస్తూ అడిగింది.

"ఇస్తే, నిన్ను అడగడం దేనికి? వెతుకు ఎక్కడ పెట్టావో" గద్దించింది సావిత్రమ్మ. "ఛ..ఛ.. మన శ్శాంతి లేకుండా చేస్తారు. ఇంకా నయం, మగవాళ్ళెవరు లేరు. వాళ్ళొచ్చేసరికయినా దొరికితే బావుందు" అని వంట గదిలోకి వెదుతూ, "ఎంత ప్రేమతో ఇస్తే ఏం? పెట్టుకునే భాగ్యం, నిలబెట్టుకునే యోగం వుండొద్దు!" స్వగతంగా అన్నట్టుగా పైకే అంది.

సావిత్రమ్మకి బాధగా వుంది. ఇదేదో అపశకునంలా తోచింది. సావిత్రమ్మ పెళ్ళయిన తరువాత మొదటి శ్రావణ శుక్రవారంనాడు పూజ అయిన తరువాత అత్తగారు తన చేతి ఉంగరం తీసి "దీనిని నీ వేలికి పెట్టుకో, జాగ్రత్తగా వుంచుకో. మా అత్తగారు చని పోయే ముందు నా కిది ఇచ్చారు" అని చెప్పి ఇచ్చారు.

అప్పటి నుంచి దానిని వేలి నుంచి తియ్యకుండా జాగ్రత్తగా చూసుకుంటూ వచ్చింది. కొడుక్కి పెళ్ళయింది. తన అత్తగారు తనకిచ్చినట్టుగానే ఎరుపు రాయితో మెరిసిపోయే ఉంగరాన్ని కోడలికిచ్చింది సావిత్రమ్మ. ఇచ్చిన మూడవ రోజునే ఈ ఘోరం జరిగింది. కూతుళ్ళూ, కోడలూఅందరూ కలిసి వెతుకుతున్నారు. ఏమయివుంటుంది? కోపం వస్తోంది సావిత్రమ్మకి. కానీ ఎవరిని నిందించి ఏం లాభం? దేవుడి గదిలోకి వెళ్ళి నమస్కారం చేస్తూ, "తల్లీ! జగదాంబా తరతరాలుగా వస్తున్న ఆ ఉంగరం పోకుండా చూడు తల్లీ. అది దొరికితే, మహాలక్ష్మమ్మవారి గుళ్ళో అయిదు కొబ్బరికాయలు కొడతాను" అని దణ్ణం పెట్టుకుంది.

ఉమకి కళ్ళంట నీళ్ళు తిరుగుతున్నాయి. అత్తగారు అన్నమాటే గుర్తొస్తోంది. అనవసరంగా వదినగారు ఇచ్చినప్పుడు తీసుకోకుండా 'వుంచండి' అన్నాను. అప్పుడే తీసుకుని వుంటే బావుండేది. ఇప్పుడు ఇది దొరక్కపోయిందంటే, జీవితాంతం మాట పడాలి. అయినా ఇన్నాళ్ళ నుంచీ వస్తున్న ఆ ఉంగరం నా చేతికి ఇవ్వగానే పోయిందంటే... ప్చ్! భగవంతుడే కాపాడాలి. మొన్న గుళ్ళో పూజ చేయిస్తున్నప్పటి లక్ష్మి అమ్మవారు కళ్ళముందు మెదిలింది.

"తల్లీ! ఈ నింద నా మీదకు రాకుండా అది దొరికేటట్టు కరుణించు తల్లీ! ఇది దొరికిన వెంటనే అయిదు కొబ్బరికాయలు నీకు సమర్పించుకుంటాను!" అని మనస్సులో మొక్కుకుంటూ, మాతి గట్టు చుట్టూ వెతుకుతోంది.

మాతి నస్తా మంచి మొక్కలకు నీళ్ళు తీసుకువెళ్ళే కాలవలను చేతులతో వెదుకుతూ, "ఛ, ఛ, నా పరధ్యానం వల్లే ఇది అంతా జరిగింది. మాతిగట్టు మీదో, అరుగుమీదో పెట్టేసట్టున్నాను. అది కాస్త పోయింది. అమ్మతిట్లు సరే! వదిన ఏమనుకుంటుంది! నా వల్లే తనకు చెందవలసిన ఉంగరం పోయింది అనుకోదూ!" అమ్మా! మహాలక్ష్మి తల్లీ! ఈ ఉంగరం దొరికేటట్టు చూడు తల్లి. నీకు అయిదు కొబ్బరికాయలు చెల్లించుకుంటాను అనుకుంది కరుణ.

అమ్మ, వదినకు ఉంగరం ఇచ్చింది అని చెప్పగానే 'ఏదీ! ఇలా తీసుకురా, చూస్తాను' అని ఆయన అన్నారు కదా అని ఉమ వేలి నుంచి తీసుకువెళ్ళాను. మళ్ళీ తెచ్చి ఇవ్వగానే తీసుకోకుండా 'నిక్కు'పోయింది. అనవసరంగా - నా మూలంగా తన వేలి నుంచి తీసినట్టు అయింది. ప్చ్!

"దేవీ! జగన్మాత! మా ఇంటి ఇలవేల్పువి. నన్ను రక్షించు. ఆ ఉంగరం దొరికేటట్టు కరుణించు మాతా! సాయంత్రం నీకు అయిదు కొబ్బరికాయలు సమర్పించుకుంటాను" అనుకుంది అరుణ పెరడంతా అంగుళం, అంగుళం వెదుకుతూ.

లక్ష్మి అలమరలు, గూళ్ళు వెతుకుతూ 'సాయంత్రం దర్శనం చేసుకుంటాను ఉంగరం దొరికితే' అని లక్ష్మి దేవికి మొక్కుకుంది.


అందరూ తలోరకంగా ఆలోచిస్తూ, ఆందోళన మనస్కులై వెదుకుతున్నారు.


'అమ్మా! ఇలారా!' అరుణ కూతురు నాలుగేళ్ళ పిల్ల గట్టిగా పిలుస్తోంది.

'నోరు ముయ్యవే! వెధవ సొద!' విసుక్కుంది వెళ్ళకుండానే.

తొందర తొందరగా పిలవడంతో అందరూ వీథి వైపుకు వచ్చారు. "అమ్మా! చూడు కాకి ఏదో తింటోంది" అంటూ చూపించింది. అందరూ అటు చూశారు. వీథి ప్రహరీ గోడ మీద కాలికింద నొక్కిపట్టి ముక్కుతో దేన్నో పొడుస్తున్న కాకి అందర్నీ చూసి నోట

## When you need to make the right move.





**Triveni Gurikar**
Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118

**DEGNAN & BOYLE**
REALTORS
THE SIGN OF EXPERIENCE

---

ITS

## Independent Travel Services

**We Handle:**

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

---

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Coins
Chains
Bars
Rings
Kadas
Necklaces

We specialize in
**MAIL ORDER AND EXHIBITION SALES**
*Call for details on venue and time for*
EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**
**Krishna Rao & Jayabharathi**
**Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

From Route 80 E and NJ Turnpike N: Take Exit 70, and follow 70B for Teaneck;
Turn Left on Third Light for Queen Anne Road; From Route 4: Take exit for Queen Anne Road.
From NY City (Washington Bridge): Take Route 80 Local and Exit 70 and then
Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

# అన్నపూర్ణ

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపిక చేసిన కథ (1988)




హఠాత్తుగా అన్నపూర్ణమ్మ అన్నం పెట్టడం ఎందుకు మానేసిందో చెట్టుకింది అప్పిగాడికి అప్పలు అర్థం కాలేదు.

రోజూ పొద్దున్నే సూరీడుతో పాటు లేచి సూర్యునికి దణ్ణం పెట్టాక ఆ బంగళాకేసి చూస్తూ ఆ అమ్మకే దండం పెడ్తాడు. కడుపులో పేగులు ఆవురా వురు మంటూండగా ఆ ఇంటికేసి చూస్తూ కూర్చుంటాడు. ఏడున్నర నుండి ఎనిమిదిన్నర లోపే ఆ తల్లి ఆమె పేరేమిటోగాని అప్పిగాడు పెట్టుకున్న పేరు అన్నపూర్ణ. ఆమె ఆ గుమ్మం ముందు ప్రత్యక్షమవుతుంది. ఆమె పిలుపు కోసమే అన్నట్టు అప్పిగాడి ఇద్దరు కూతుర్లు ఓ కొడుకు సత్తు గిన్నెలు కడుక్కుని ఎదురుచూస్తుంటారు.ఏ... అబ్బీ ...? అనో 'ఓ అమ్మీ' అనో ఆమె పిలిచీపిలవంగానే వాళ్ళు ఆ సత్తు గిన్నెలు పట్టుకుని పరుగు పెడ్తారు. రాత్రి మిగిలిన సాంబారు అన్నం కాస్త కాస్త కూరలు ఆమె ఆ గిన్నెల్లో వేస్తుంది. అప్పిగాడి పెళ్ళాం ఆ అన్నం ఆ కూరలు కలిపి పిల్లలందరికీ తలో ముద్ద పెడ్తుంది.వాళ్ళు ఆబగా ఆత్రంగా ఆ అన్నం తిని కడుపు నిండా చల్లటి నీళ్ళు తాగి దేశమేలే మహారాజు రాజధాని పర్యటన కెళుతు న్నట్టు తలో సత్తుగిన్నె పట్టుకుని ఊరు మీదకు కులాసాగా అడుక్కోవడానికి వెడ తారు.

అప్పిగాడుండే చెట్టుకెదురుగా వున్న ఆ ఇంట్లో నల్గురు అన్నదమ్ములు కలిపి ఉమ్మడిగా కాపురం వుండేవారు. ఆ ఇంటి వారు పనివాళ్ళని పెట్టుకోకుండా నలుగురు కోడళ్ళు కలిసి చక్కగా పనులు చేసుకుంటారు. ఏ చిన్న పేరంటమో పండగో ఆ ఇంట జరిగిందంటే ఇక అప్పిగాడి గుండె ఆనందసాగరమే అవుతుంది. వాళ్ళింట్లో పండగ జరిగిన మర్నాడు అప్పిగాడి చెట్టు క్రింది సంసా రంలో పండుగే. నిన్నటి పండుగ తాలుకు అన్నం కూరలు కడుపు నిండా తిని రాత్రి కోసం జాగ్రత్తగా కుండలో పెట్టుకుని కుక్కలొచ్చి ముట్టకుండా ఉట్టిలో పెడ్తారు కూడా.

అప్పిగాడికి అన్నం పెట్టే అన్నపూర్ణ మ్మంటే ఆ ఇంటి పెద్ద కోడలు. ఇది వరకు ఆ అమ్మ పెద్ద గిన్నెడు గంజి కూడా పోసేది. ఆ అన్నం తిని ఆ గంజి తాగేసరికి ఆ పొద్దు గడిచిపోయేది. ఇక వాళ్ళు అడుక్కోవలసింది రాత్రి కోసమే. కడుపు నిండా అన్నం పెట్టే ఆ అన్న పూర్ణమ్మను సంతోషంగా దీవించేవాడు అప్పిగాడు.

హఠాత్తుగా ఓ రోజున అన్నపూర్ణ గంజి పోయడం మానేసింది. "ఏమ్మా గంజిలేదా" అని అప్పిగాడు అడిగినప్పుడు

"ఇక నుండి గంజి వుండదు అప్పన్నా, చిన్న అయ్యగారు రిక్షాలో తెచ్చిన అట్ట పెట్టె చూసావుగా అందులో కుక్కర్ అని ఓ పెద్ద గిన్నె తెచ్చారు. అందులో వండితే గంజి వార్చనక్కరలేదు" విన రించింది.

ఆమె చెప్పిందేమీ అర్థం కాకున్నా ఇక నుండి వాళ్ళు తమకు గంజిపొయ్యరని మాత్రం అర్థమయి చాలా బాధపడ్డాడు. పోనీలే గంజిలేకున్నా ఆ అమ్మ అన్నం, సాంబారు ఇస్తుంది కదా అని సరి పెట్టు కున్నాడు.

కానీ ఇప్పటికి రెండు రోజులుగా ఆ అమ్మ అన్నం కోసం పిలవడం లేదు. రోజూ పిల్లలు వెళ్ళి ఏమ్మా అన్నం లేదో అని అడిగితే లేదు అంటున్నారట. ఊర్లోకి వెళ్ళి ఆ వీథి ఈ వీథి తిరిగి అడుక్కొచ్చుకుని ఇంత ముద్ద తినేటప్ప టికి మూడో నాలుగో అవుతుంది. అప్ప టికి అడుక్కున్న అన్నం పాడైపోతున్నది కూడా. అయినా ఆకలి తీర్చుకోను అదే తింటున్నారు. ఎవరి కడుపూ నిండడం లేదు.

వాళ్ళోవాడు అప్పిగాడే వెళ్ళాడు.

"అమ్మా" అని పిలిచాడు.

అన్నపూర్ణ ఇవతలికి వచ్చింది.

"ఏమ్మా అన్నం వెయ్యడం లేదేం టమ్మా" దీనంగా అడిగాడు.

"అత్తయ్యా ఆ సద్దెన్నం, సద్ది కూరలు తెచ్చి అప్పన్నకు వెయ్యనా..?" అని లోనికి చూస్తూ అడిగింది అన్నపూర్ణమ్మ.

"చాల్లే సంబడం ... ఇన్నాళ్ళు ఫ్రిజ్ లేక అందరికీ దానాలు చేశావు. చేసింది చాల్లే ఫ్రిజ్ వచ్చాక కూడా అన్నీ దండగ దానాలు చేసేద్దామనే ..?" దీర్ఘం తీసింది అత్తగారు.

అన్నపూర్ణ అప్పన్నకేసి నిస్సహా యంగా చూసింది. ఆ చూపు అప్పన్నకు "ఫ్రిజ్" అంటే ఏమిటో వివరించ కున్నా ఇక మంచి సద్దన్నం సాంబారు వెయ్యలేమ అన్న భావం వివరించింది.

అప్పన్న... అప్పన్న పిల్లలు ఆ ఇంటి మీద ఆశ వదులుకుని చిప్ప పట్టుకుని ఊర్లోకి నడిచారు.

**- ఉమా శివ**

---

ఆత్మీయత - 33వ పేజీ తరువాయి)

కరచుకుంది ఆ వస్తువుని. అది చూడగానే అందరి కళ్ళు మెరిశాయి. కాని, కాకి ఎగిరిపోతుందేమోనని ఊపిరి బిగపట్టుకుని నిలబడ్డారు. రెండు గంతులు వేసి, అక్కడ కింద పెట్టి అటు, ఇటు చూస్తోంది. అదే అదనుగా కరుణ 'ఉష్!' అని అంటూ అటు ఉరికింది. కాకి ఎగిరిపోయింది. ఒక్క గంతులో ఉంగరాన్ని అందుకుని నదిన చేతిలో పెట్టింది. అందరూ తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

*   *   *

ఉమకి పెద్దగా దేవుడూ మొక్కులూ అన్నా నమ్మకం లేకపోయినా ఆ పరిస్థితిలో అంతకు మించి మార్గంలేక దేవునిపై భారం వేసింది. సాయంత్రం గుడికని చెప్ప కుండా బయల్దేరి కొబ్బరికాయలు తీసుకుని గుడికి వెళ్ళింది. పూజ జరుగుతుండగా, సావిత్రమ్మ, తరువాత అరుణ, తరువాత కరుణ, లక్ష్మి ఒకరికి తెలియకుండా ఒకరు గుడికి వచ్చారు. ఒకళ్ళని చూసి ఒకళ్ళు ఆశ్చర్యపోయారు. 'ఆ ఉంగరం గురించి అందరూ అంత ఆందోళనపడ్డారా' అనుకుంది ఉమ.

"నిజంగా తనెంత అదృష్టవంతురాలు! ఆప్యాయతకు మారుపేరయిన ఇంట్లో తను సభ్యురాలయింది. ఒక విధంగా ఈ ఉంగరం పోయి, దొరకడం మంచిదే అయింది. ఈ సంఘటన ద్వారా ఈ ఇంట్లో ఒకరంటే ఒకరికి ఎంత అనురాగమో, అభిమానమో తేటతెల్ల మయింది" అనుకుంది సంతోష మనస్కురాలై ఉమ.

సావిత్రమ్మ కోడలు వంక ఆదరంగా చూసింది. "పిల్ల బుద్ధిమంతురాలే! వచ్చి కొద్ది రోజులే అయినా, తమతో కలసిపోవడమేకాక, తమ ఇలవేల్పుకి మొక్కులు కూడా చెల్లిస్తోంది' అనుకుని ఆనందపడింది.

---

కష్టాల యొక్క ఫలితాలు తీయగా వుంటాయి.
విష పురుక్కి తలలో రత్నం కూడా వుంది.

- షేక్స్పియర్

*   *   *

ప్రయత్నించకనే విఫలమవడంకన్నా ప్రయ త్నించి విఫలమవడం మనిషి నైజం.

- వివేకానంద

---

## స్వ - భావగీతి

నిరిగిన కనుబొమల మధ్య సంధించే అస్త్రాలు
తెరచిన హృదయకవాటాన్ని సుతారంగా
మీటుతాయి
పెరిగిన గుండె వేగం ధమనుల మథనను
చూస్తూ
సిరలలోని రక్తం నా సిరాగా మారితే
కాగితం మీద ప్రేమ అస్తిత్వం పొందుతుంది
ముసిరిన భావాల కర్థం నీవేనని, నీదేనని
నే నేర్చిన సంగీతపు ప్రతి బాణీ చెబుతుంది
అస్పష్టపు ఆలోచనల పరమార్థం స్ఫురిస్తే
శూన్యంలో నీ కోసం అలకాపురి నిర్మిస్తా
పచ్చిక మైదానంలో పరుగెత్తే గోల్ఫ్ బంతి
పరువపుమబ్బుల పాటకు తలవూపే ఆల్ప్ కొండ
నా లో ప్రతిధ్వనిస్తూ ప్రకృతి వేసే గానం
లోలో వలపులు రేపే నిశ్శబ్దపు నిక్వాణం

- ఘంటశాల ఫణిమోహన్

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: __________ __________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: __________ __________
(Dr./Mr./Mrs./Ms.) Last First

CHILDREN/: DATE OF BIRTH __________ __________

ADDRESS: __________
No. Street

__________
City State/Zip Code

PHONE: __________ __________
Home Office

OCCUPATION: __________ __________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/children's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:__________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:__________
Address:__________

City/State/Zip Code__________

**చెడూ - మంచీ** – రావిపూడి యోగేశ్వరస్వామి - LOS ANGELES, CA.

సూరమ్మ చాలా నెమ్మదస్తురాలు. సాధు స్వభావం కలది. ఇద్దరు బిడ్డలు. వీరి చిన్నతనంలోనే తండ్రిపోయాడు. గుట్టుగా పొదుపుగా కుటుంబాన్ని గడుపుకుంటూ పిల్లల నిద్దరిని మంచి శిక్షణలో పెంచి పెద్దవాళ్ళని చేసింది. అమ్మాయికి పెండ్లి చేసింది. అత్తవారింటికంపునప్పుడు అమ్మా! అత్తమామలనెన్నటికీ ఎదిరించకు. భర్తకు అనుకూలముగా యుండి ఆయన అనురాగాన్ని సంపాదించుకో. అటు అత్తవారింటికీ యిటు పుట్టింటికీ మంచి పేరు తెచ్చుకోమని చక్కని నీతులు చెప్పి పంపించింది.

కొన్నాళ్ళయ్యాక కొడుక్కి పెళ్ళి చేసింది. కోడలు కాపురానికొస్తూనే రుసరుసలాడుతూ, బుసలు కొడుతూ యింట్లోకడుగు పెట్టింది. చిన్నమాట కూడా విన్పించని సూరమ్మ యింట్లో అంబోతు రంకెలతో కేకలు, చెంబులు వంట గిన్నెల గణ గణలు విని యిరుగు పొరుగు వారు నోరు తెరచుకుని కళ్ళలోనే గాకుండా నోటిలోనే చూస్తున్నారు.

ఇదేమిటే అమ్మాయీ అని సూరమ్మ నోరు తెరవబోయేంతలోనే యింటి కప్పు ఎగిరిపోయేటట్లు వేసే కోడలి కేకలకు నోరు పెగలకుండా మూసుకు పోయేది. వినయ విధేయతలతో పెరిగిన కొడుకు కూడా నోరు పెగల్చలేకపోతున్నాడు.

రాను రానూ చెంబులు గిన్నెలు పగిలిపోవటం, పప్పు సంబారాల దుబారా చూస్తూంటే పొదుపుకు అలవాటుపడ్డ సూరమ్మకు సహనం చచ్చిపోయింది. కోడలిని మందలించబోయింది. కోడలు గయ్యిన లేచింది. "నువ్వు యిద్దరి బిడ్డల్ని కన్నావు. భర్తను మర్యాదగా చూసుకోమని, ఆయన మాట యెదురు చెప్పొద్దని కూతురుకు నీతులు చెప్పి అల్లుని దగ్గరకు పంపించావే, కోడలొస్తుంది. మర్యాదగా చూసుకో ఆవిడ మాట యెదురు చెప్పొద్దు అని కొడుక్కు చెప్పావా? కూతురంటే ఉన్న ప్రేమ కొడుకంటే లేదెందుకని? మా అమ్మ యిద్దర్ని కన్నది. కోడలొచ్చినప్పుడు కొడుకుతో జాగ్రత్తరోయ్. పెళ్ళానికి అలుసిచ్చావా? నెత్తినెక్కి కూర్చుంటుంది తర్వాత మొత్తుకున్నా దిగదు అదుపులో పెట్టుకుని మసలుకో అని చెప్పింది. నన్ను అత్తగారింటికి పంపుతూ జాగ్రత్త మొగుణ్ణి నెత్తినెక్కించుకున్నావా వచ్చినా దిగడు. గుప్పిట్లో పెట్టుకుని చెప్పు చేతల్లో వుంచుకో అని చెప్పింది. మా అమ్మకు యిద్దరు బిడ్డలూ సమానమే. నీకు అంత పక్షపాతమెందుకు. మా అమ్మకు యిద్దరు బిడ్డలూ సమానమే." అని దుమ్ము దులిపి వదులుతోంది.

సూరమ్మకు, కొడుక్కు ఆ మాటలు వింటూంటే నోట్లో మాటలు నోట్లోనే ఆగిపోయాయి.

పుట్టినిల్లయిన మాతృదేశాన్ని వదలి, అత్తిల్లు వంటి అమెరికాకు వచ్చాం. గయ్యాళి తల్లి నీతులవలె వీరి నెత్తినెక్కాలనుకొనుట, మన యిష్టం వచ్చినట్లు వీరి నాడించాలనుకొనుట మంచిది కాదుగదా. మంచి అమ్మ చెప్పినట్లుగా వీరితో కలసి మెలసి యుంటూ ఇండియనులంటే మంచివాళ్ళనే పేరు తెచ్చుకొనుట మంచిదిగదా. అలాగే మాతృదేశాన్ని, మాతృభాషను మరచిపోకుండా బిడ్డలను పెంచుతూ మంచి పేరు తేవాలి.

తెలుగు సంఘాలు సుస్థిరంగా వుండాలంటే, ముఖ్యంగా తెలుగు తల్లులు తమ బిడ్డలతో తెలుగులో మాటలాడుతూ క్రమంగా, వ్రాయుట, చదువుట నేర్పాలి. తెలుగు సంఘాలు నేతి బీరకాయలు గాకుండా వుంటాయి.


CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.

& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

Jesal Sari

LATEST IN FASHION

SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

EDISON APPLIANCES

House of 110/220 Volt Appliances

Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special:$18.99 per Tape.

494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about 1/4 mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

ANSWERS TO THIS MONTH'S QUESTIONS

1. The definition of a mountain/ hill/hillock is based on the height of the elevated ground. Generally mountain is one which is about 2000 ft above sea level, plus steep slopes, lofty peaks, rugged terrain; while hill is one where the height is more than 100 feet with not much of steep slopes, peaks etc. Hillock is one which is less than 100 feet height and can be levelled.
2. In geology, the technical name for mountain building is orogenesis.
3. Structurally, mountains are of several kinds. They include isolated volcanic mountains constructed from accumilated lava flows, and extruded igneous rocks. Another kind of mountains are formed by tilt of the blocks along such areas of separation as the rifts and fractures of the earth's crust. This gives rise to different kinds of soil, rock and gravel and in variable combination of these - giving rise to many different kinds of mountains.
4. Most mountains are formed by faulting, folding or volcanic activity. Mountains formed by vertical faults are called block mountains e.g., Sierra Nevada Mountains in CA. Folding can cause mountains in two ways: in geosynclinical folding, deep depressions are formed which gradually gets filled which gets squeezed in course of time by the two sides and thus rises up as a mountain. The Alps and the Himalayas are formed by the second method of folding, where sideways movement of the plates cause the formation of the mountains. It is easy to imagine how a volcano can produce a mountain.
5. Mount Everest, Godwin Austen (K-2), Kanchunjunga I. Lhotse I, Makalu I, Dhaulagiri; Mansalu I; Cho Oyu; Nanga Parbat I; and Annapurna.I.
6. Kanchunjunga I at 28,208 ft was conquered in May 1955, led by Charles Evans (English Expedition)He didn't step on the actual summit at the request of the Sikkim government, as they consider that peak as very sacred.
7. (1) Mt McKinley (Alaska),(2) Mt Whitney, CA 14,494';(3) Aconcagua (Argentin (4) Communism Peak or Stalin peak (5)Mt Cook;(6) Mt Kilimanjaro (Tanzinia) (7)Mt Blanc (France/ Italy border). Mt Everest is 29,028 ft at its peak.
8. Many, or rather innumerable ! As informed above, almost every country has one or more mountain ranges due to structural formations. The most important are the Himalayas, Alps, Rockies, Andes, etc.
9. Mountain range Caucasus of USSR, which separates Europe from Asia.
10. Annapurna III was climbed by an all women Japaneese team in 1970; while an all women US team climbed Mt McKinley also in 1970.
11. One submarine mountain, discovered in 1953, near the Tonga Trench between Samoa and New Zealand, rises 28,500' from its sea bed; yet 1200' below surface. The world's tallest mountain measured from its submarine base in the Hawaiian Trough to peak, is Mauna Kea, on the island of Hawaii with a combined height of 33,476' of which 13,796' are above sea level.
12. Dhaulagiri (26,810') was considered the tallest until Sir George Everest, former Surveyor General of India prooved that the peak hitherto known as Sagarmatha or Qomolongma was the tallest at 29,028' ± 25'. First attempts to climb that peak started in 1921; apart from many abandoned attempts, 11 men died, before Mt Everest was finally conquered at 11.30 am IST on May 29th, 1953 by Edmund Hillary of New Zealand and Sherpa Tenzing Norgay of Nepal.
13. Mauna Kea of Hawaii (see answer 12).
14. Dhaulagiri, conquered in 1960.
15. Kanchenjunga I at 28,208' is considered most difficult to climb due to its steep slopes on three sides; Conquered in 1955 by Charles Evans.
16. Amongst all aspects of mountain climbing, rock climbing and rope handling (especially rope handling - essential line of retreat) are vital arts.
17. A.F.Mummery, a brilliant British mountaineer of the late 19th century, who disappeared on Nanga Parbat (26,660') during one of his Himalayan expeditions, was the true forerunner of rock climbing and mountaineering.
18. In 1760, a Genovese scientist, Horace Benedict de Saussure, overcome by the beauty of Mt Blanc, poineered mountain climbing for cash awards.
19. Yes ! There is every chance for a new mountain to form at any time due to earthern plates which rub against each other or by volcanos.
20. This is a tricky question. Mountain ash is different from volcanic ash.

Mountain Ash is a flower plant. Eucolyptus plant also is known by this name

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**


Hours


Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**